## కుంభమేళాలో అగ్ని ప్రమాదం...

ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కుంభమేళా ప్రాంతంలోని ఓ స్టోర్ రూంలో ఈరోజు సాయంత్రం మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో ఏడు టెంట్లు దగ్ధమయ్యాయి. అక్కడే ఉన్న దుప్పట్లు, ఆహార సామగ్రి కూడా దగ్ధమైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలిపారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

## బెజవాడలో మ్యూజికల్ నైట్.....

తలసేమియా బాధిత చిన్నారులను ఆదుకునేందుకు నిధుల సేకరణ కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ విజయవాడలో యుఫోరియా మ్యూజికల్ నైట్ పేరిట కార్యక్రమం ఏర్పాటు చేసింది. టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యంలో ఈ మ్యూజికల్ నైట్ జరిగింది. బెజవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన యుఫోరియా మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి సీఎం

సూర్యాపేట | ఆదివారం | 16-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 04 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# ఇండియా కూటమి కొనసాగాలి...

## సీ-ఓటర్ సర్వేలో వెల్లడి..



న్యూఢిల్లీ,ఫిబ్రవరి15 ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలు %--%ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్%-%పేరతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలన్నీ కలిసి 2024లో ఎన్డీయేకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా విజయం సాధ్యం కాలేదు.దాదాపు 11 ఏళ్లుగా దేశాన్ని అప్రతిహతంగా పరిపాలిస్తున్న ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలు %--%ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్%--% పేరతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలన్నీ కలిసి 2024లో ఎన్డీయేకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా విజయం సాధ్యం కాలేదు. అయితే చెప్పుకోదగిన స్థాయిలో సీట్లను సాధించగలిగాయి. ఇండియా కూటమిలోని వివిధ పార్టీల మధ్య లుకలుకలు నెలకొన్నా.. ఎన్డీయేను నిలువరించడానికి కలిసి కట్టుగా పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంది.

**ఈ నేపథ్యంలో ఇండియా కూటమిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఇండియాటుడే-సీ ఓటర్ సంయుక్తంగా %--%మూడ్ ఆఫ్ ది నేషన్%--% సర్వేను నిర్వహించాయి. ఈ ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ మధ్యన 1,25, 123 మంది ఓటర్లను ఈ సర్వేలో భాగంగా ప్రశ్నించారు. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 65 శాతం మంది పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిలోనే కొనసాగాలని సూచించారు. 26 శాతం మంది ఆ అలయెన్స్ అనవసరం అని భావించారు. ఇక, ఈ ఇండియా కూటమికి రాహుల్ గాంధీ (%=ఘ్రష్ట్రబశ్రీ +ఘఅస్త్రఱ%) నాయకత్వం వహించాలని అత్యధికంగా 24 శాతం మంది కోరుతున్నారు.**

# ప్రధాని మోదీని నేను వ్యక్తిగతంగా తిట్టలేదు

## - బీసీలపై చిత్తశుద్ధి ఉంటే జనగణనలోనే కులగణన చేయాలి



- నరేంద్ర మోదీ కులంపై వ్యాఖ్యల దుమారం
- మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పినట్లు వెల్లడ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి15 ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులం మీద తాను చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు, బీసీ సంఘాల నేతలు విమర్శలు చేస్తుండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలపై ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఢిల్లీలో తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు**

.మోదీని తాను వ్యక్తిగతంగా తిట్టలేదని అన్నారు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పానని వెల్లడించారు. ఆయన పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నట్లు తెలిపారు. కానీ తన వ్యాఖ్యలను కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలపై ప్రధాన మంత్రికి చిత్తశుద్ధి ఉంటే జనగణనలోనే కులగణన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించామని ఆయన అన్నారు. ఇందులోని వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ లేదా కమిటీ వేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు ఎలా చేరువ చేయాలనే అంశంపై కసరత్తు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.తెలంగాణలో జరిగిన కుల గణన దేశానికి రోడ్డు మ్యాప్ అన్నారు. కుల గణన ద్వారా ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్లుగా కచ్చితంగా చేస్తానని ఆయన అన్నారు. రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో మంత్రివర్గ విస్తరణ అంశం చర్చకు రాలేదని స్పష్టం చేశారు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును తీసుకువస్తామని అన్నారు.

# ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం



- ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్థిరాస్థి రంగం ఆశించిన స్థాయిలోనే ఉందన్న ఉపముఖ్యమంత్రి
- పర్యావరణ పరిరక్షణ కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్న భట్టి విక్రమార్క

# ఏఐపై వట్టి మాటలు కాదు.. గట్టి చేతలు కావాలి



- అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడంలో విఫలమవుతున్నాం
- ఈ దిశగా ఒక స్పష్టమైన వ్యూహం అవసరం
- డ్రోన్లు యుద్ధరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేశాయి
- ఏఐ వంటి కొత్త సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు బలమైన పునాది కావాలి
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

- 17వ తేదీన కేసీఆర్ పుట్టిన రోజు
- రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ, అన్నదానం చేయాలన్న కేటీఆర్
- సామాజిక సేవా కార్యక్రమాలకు కేటీఆర్ పిలుపు



హైదరాబాద్, ఫిబ్రవరి15 బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు జన్మదినం సందర్భంగా ఎల్లుండి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 17న కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈనెల 17వ తేదీన పార్టీ శ్రేణులు ఎవరికి తోచిన విధంగా వారు ఇతరులకు సహాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ, అన్నదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలి



- అభివృద్ధిలో వీరు చేసిందేమీ లేదు
- టీడీపీ, బీజేపీ పొత్తు వల్ల ఏపీకి అన్ని అనుమతులు వస్తున్నాయి
- గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దే
- ఖమ్మంలో పేరుకే ముగ్గురు మంత్రులు ఉన్నారు

హైదరాబాద్, ఫిబ్రవరి15 ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సేవాలాల్ జయంతి వేడుకలు అధికారికంగా జరుగుతుండటం కేసీఆర్ చలవేనని చెప్పారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ రాకముందు పేద ఇంటి ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఎంతో ఇబ్బంది పడేవారని... కేసీఆర్ వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లను సులభతరం చేశారని చెప్పారు. ఖమ్మంలో పేరుకే ముగ్గురు మంత్రులు ఉన్నారని... అభివృద్ధిలో మాత్రం వీరు చేసిందేమీ లేదని కవిత విమర్శించారు. అభివృద్ధి చేయలేని ఈ ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని అన్నారు. ప్రజల అంచనాలకు మించి కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని చెప్పారు.

# ఏపీలో మరో క్యాన్సర్ ఆసుపత్రి...

- బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిని మరింత విస్తరిస్తున్నట్లు చెప్పిన బాలయ్య
- ఏపీలోని తుళ్లూరులో మరో 8 నెలల్లో ఆసుపత్రిని ప్రారంభిస్తామని వెల్లడి
- క్యాన్సర్ బాధితులు మనోధైర్యంతో ఉంటే కచ్చితంగా కోలుకుంటారన్న బాలకృష్ణ

హైదరాబాద్,ఫిబ్రవరి15: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిని మరింత విస్తరించనున్నట్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలియజేశారు. విస్తరణలో భాగంగా ఏపీలోని తుళ్లూరులో మరో ఎనిమిది నెలల్లో ఆసుపత్రిని ప్రారంభిస్తామని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకు పెరుగుతున్న క్యాన్సర్ మహమ్మారిని దృష్టిలోని పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. శనివారంహైదరాబాద్ లోని క్యాన్సర్ ఆసుపత్రిలో ఆంకాలజీ



యూనిట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, పీడియాట్రిక్ వార్డు, పీడియాట్రిక్ ఐసీయూను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. క్యాన్సర్ బాధితులు మనోధైర్యంతో ఉంటే కచ్చితంగా కోలుకుంటారని బాలకృష్ణ పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్చార్జ్ గా మీనాక్షి నియామకం..



- దీపాదాస్ మున్షీ స్థానంలో మీనాక్షి నటరాజన్ నియామకం
- 2009లో మాండసోర్ నుంచి ఎంపీగా గెలుపొందిన మీనాక్షి
- 9 రాష్ట్రాలకు ఇన్చార్జ్ లను నియమించిన ఏఐసీసీ

హైదరాబాద్, ఫిబ్రవరి15 తొమ్మిది రాష్ట్రాలకు కాంగ్రెస్ పార్టీ కొత్త ఇన్చార్జ్ లను ప్రకటించింది. ఇప్పటి వరకు తెలంగాణ ఇన్చార్జ్ గా వ్యవహరించిన దీపాదాస్ మున్షీని తొలగించింది. ఆమె స్థానంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల కొత్త ఇన్చార్జ్ గా మీనాక్షి నటరాజన్ ను నియమించింది. మీనాక్షి 2009లో మధ్యప్రదేశ్ లోని మాండసోర్ లోక్ సభ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. రాహుల్ టీమ్ లో ఆమె కీలకంగా ఉన్నారు. 1999 నుంచి 2002 వరకు ఆమె ఎన్ఎస్యూఐ అధ్యక్షురాలిగా ఉన్నారు. 2002 నుంచి 2005 వరకు మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వ్యవహరించారు. 2008లో ఆమెను ఏఐసీసీ కార్యదర్శిగా రాహుల్ ఎంపిక చేశారు. ఆ తర్వాత 2009లో మాండసోర్ నుంచి ఎంపీగా గెలుపొందారు.దీపాదాస్ పై తెలంగాణ కాంగ్రెస్ నేతల నుంచి హైకమాండ్ కు పలు ఫిర్యాదులు వెళ్లినట్టు సమాచారం. ఏకపక్షంగా ఆమె నిర్ణయాలను తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నేతల మధ్య సమన్వయం నెలకొల్పడంలో కూడా విఫలమయ్యారనే విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ఆమె స్థానంలో కొత్త ఇన్చార్జ్ ని నియమించారు. తెలంగాణలో పాటు ఒడిశా, ఝార?ండ్, బీహార్, మణిపూర్, తమిళనాడు, మధ్యప్రదేశ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు కొత్త ఇన్చార్జ్ లను హైకమాండ్ నియమించింది.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు

### - వాకుండోత్ రాజు నాయక్ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి15,(నిజం చెపుతాం): సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా రాష్ట్ర బంజారా లంబాడి పెద్దలకు,మిత్రులకు,సోదరులకు సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు వాకుండోత్ రాజు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దైవం సంఘ సంస్కర్త,సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలని గిరిజన వాసుల ఆర్థిక సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు,యువత,తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా చావా యువరాజ్ జన్మదిన వేడుకలు

### - సంక్షేమ బాలుర వసతి గృహం విద్యార్థులకు పెన్సిల్ బాక్స్ వాటర్ బాటిల్ మరియు చెక్ మార్క్స్ అందచేసిన... -ఆర్కే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15(నిజం చెపుతాం)భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ గారి కుమారుడు ఐదవ పుట్టినరోజు సందర్భంగా భువనగిరి పట్టణ కేంద్రంలోని సంక్షేమ బాలుర వసతి గృహం నందు అక్కడ ఉన్న విద్యార్థులకు రానున్న పరీక్షలకు,వేసవిని దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన ఎగ్జామ్ పాడ్స్ పెన్సిల్ బాక్స్ వాటర్ బాటిల్ మరియు చెక్ మార్క్స్, స్కేల్ తమ కుమారుడు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అవసరమైన వస్తువులను డాక్టర్ చావా రాజ్ కుమార్ వారి సతీమణి డాక్టర్ చావా అసలేష కుమార్తె చేతుల మీదగా ఆకృతి హాస్టల్ వార్డెన్



ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్ నందు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించి చిన్నారులతో కొంత సమయం గడిపి వారికి రానున్న పరీక్షలను ఉద్దేశించి బాగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని ఈ విధంగా అభినందించారు. తమకు



బహుమతులన్నీ అందజేసినందుకు విద్యార్థులు డాక్టర్ కు కుమారునికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇన్చార్జ్ ఆనంద్,సిబ్బంది అదేవిధంగా ఆసుపత్రి సిబ్బంది శ్రీనివాస్ సాయి పాల్గొన్నారు.

# కొలనుపాక లో సిపిఐ పార్టీ నూతన సభ్యత్వాలను అందజేసిన చెక్క వెంకటేష్



ఆలేరు ఫిబ్రవరి 15 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక లో శనివారం నాడు చెక్క వెంకటేష్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.వ్యవసాయ రైతులు,కార్మికులు కొత్తగా చేరడం జరిగిందనీ తెలిపారు.ప్రభుత్వ పథకాలను వ్యవసాయ కూలీలకు రైతులకు వర్తింపజేసే విధంగా భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఇల్లు లేని వాళ్లకు ఇంటి స్థలం ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వాలని,కొలనుపాకలో ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పక్కన 2 ఎకరాల ప్రభుత్వ భూమి అర్హులైన పేదలకు ఇట్టి స్థలాలు నిర్మించి ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పొన్నబోయిన రవి,పోతు ప్రవీణ్,భవాని,సంపత్,యాదమ్మ,సరిత,పరుశురాములు,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తాము దూపటి వెంకటేష్

ఆలేరు ఫిబ్రవరి 15 (నిజం చెపుతాం) కామ్రేడ్ ధర్మ భిక్షం జయంతి సందర్భంగా ఆలేరు మండల కేంద్రము లో వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించనైనది.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్ మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మ భిక్షం భూమికోసం,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని,నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసి,వాటి పరిష్కారం కోసం కృషి చేశాడాని,కల్లు గీతకార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడి కల్లు గీత కార్మికుల సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్మించిన గొప్ప వ్యక్తి ధర్మ భిక్షం అని అన్నారు.ఆ మహనీయుని స్ఫూర్తితో గీత కార్మికుల



హక్కులకై,గీత కార్మికుల సంక్షేమము కోసం బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని,సేఫ్టీ మోకులు,సొసైటిలో ఉన్న ప్రతి సభ్యుడికి ఇవ్వాలని,గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని,పెండింగ్ లో ఉన్న ఎక్సు గ్రే షియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా నాయకులు కోరుకోప్పుల కిష్టయ్య,నల్ల మాస తులసయ్య,రైతు సంఘం నాయకులు పిక్క గణేశ్,బహుజన నాయకులు తుంగ కుమార్,కల్లుగీతా కార్మిక సంఘం నాయకులు దూపటి లింగయ్య,ఆరె బాలరాజు,సూధగాని రాజయ్య,గ్యార భాస్కర్,రాజయ్య,సత్తయ్య,సోమయ్య,సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మబిక్షం గౌడ్ సేవలు మరువలేనివి : కొక్కొండ లింగయ్య గౌడ్

### - తడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి : కొండం నాగరాజు గౌడ్.

తుర్కపల్లి, ఫిబ్రవరి 15(నిజం చెపుతాం) :బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ జయంతి సందర్బంగా తుర్కపల్లి మండల కేంద్రం అయన చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేజీ కే ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్ మాట్లాడుతూ ధర్మ బిక్షం గౌడ్ చేసిన సేవలు మరువలేనివాని,అయన స్ఫూర్తి ప్రతి వ్యక్తి తమ హక్కుల కోసం పోరాటం చేయాలనీ అన్నారు. అనంతరం దత్తాయిపల్లి గౌడ సంఘం అధ్యక్షులు కొండం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ తడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ, దాని ద్వారా గౌడన్న లకు ఉపాధి దొరుకుంతుంది అని అన్నారు. అలాగే ప్రతి గ్రామం లో గౌడ కమ్యూనిటీ భవనని ఏర్పాటు చేయాలనీ, ప్రతి గ్రామం లో గౌడ సంఘం పేరున 5 ఎకరాలు భూమిని కేటాయించి తాటి, ఈత వనని ఏర్పాటు చేయాలనీ కోరారు.తాటి చెట్టు పై నుండి పడి చనిపోయిన గౌడన్న కి కుటుంబానికి 20 లక్షల ఎక్సగ్రెషియా, గాయలు అయినా వ్యక్తి కి 5 లక్షలు ఎక్సగ్రెషియా ఇవ్వాలని అన్నారు. ప్రతి గౌడన్న స్కూటీ లు ఇవ్వాలని అన్నారు. ఈ మధ్య కాలం లో గౌడన్న లకు ఇస్తున్నటువంటి కాటమయ్య రక్షణ కవచం పేరుతో ఇస్తున్నటువంటి సేఫ్టీ మోకులకు కంఠమహేశ్వర స్వామి రక్షణ కవచం అని నామకరణం చెసి ప్రతి గౌడన్న కి అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు పాముల కృష్ణ గౌడ్, ఎరుకల స్వామి గౌడ్, పల్లె నరేష్ గౌడ్,



కొండం బాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్ నియామకం హర్షనీయం

### - కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి15,(నిజం చెపుతాం):మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మీనాక్షి నటరాజాన్ 1999 నుండి 2022 వరకు ఎన్ ఎస్ యు ఐ లో వివిధ హెూదాలలో పని చేసినారని వారి శ్రమను గుర్తించి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ఇన్చార్జిగా ప్రకటించిందని,ఈ నియామకంతో పార్టీ కోసం కష్టపడే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని,ఈమె మధ్యప్రదేశ్ లోని మాండ సౌరు,లోక్ సభ స్థానం నుంచి 2009-14 మధ్య ఎంపీగా ప్రాతినిధ్యం వహించారని,రాహుల్ టీమ్‌లో మీనాక్షి నటరాజన్ కీలకంగా



ఉన్నారని,మధ్యప్రదేశ్‌కు చెందిన మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి నుంచి పని చేస్తూ వచ్చారని ఎన్ఎస్‌యూఐ,యూత్ కాంగ్రెస్ విభాగాలలో అలాగే ఏఐసీసీ లో కీలక బాధ్యతల్లో పనిచేశారని,మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీ టీమ్ సభ్యురాలిగా గుర్తింపు పొందారని మీనాక్షి నటరాజాన్ మన తెలంగాణ కి ఇంచార్జ్ గా రావడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి తెలియజేశారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ ధర్మా భిక్షం 103వ జయంతి

మోటకొండూరు: ఫిబ్రవరి 15(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలో కామ్రేడ్ తెలంగాణ సాయుధ పోరాటాల యోధుడు మాజీ ఎంపీ పార్లమెంట్ సభ్యులు బొమ్మ గాని ధర్మం భిక్షం గారి 103వ జయంతి సందర్భంగా గీతప నివారణ సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షుడు బోలగాని సత్యనారాయణ హాజరై ధర్మం బిక్షం గారి చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లాడుతూ...మోటకొండూరు మండల గీత పనివార సంఘం నాయకుల ఆధ్వర్యంలో ధర్మా బిక్షం గారి 103వ జయంతి జరిగింది. ధర్మం బిక్షం గారు గీతా పని వారి సంఘం కోసం రాష్ట్రస్థాయి దేశస్థాయిలో గీత కార్మికులహక్కుల కోసం పోరాటం చేసి తాడు చెట్టు మీది నుండి ప్రమాదవస్థలో పడిన కార్మికునికి ఎక్స్లేషన్ 50 సంవత్సరాల పెన్షన్ నీరా పారిశ్రమ ఏర్పాటు చేయాలని తాటి వనం పెంచడానికి ఐదు ఎకరాలు భూమి పార్లమెంటులో బిల్లు పెట్టిన అమలు చేయించిన నాయకుడు మన ధర్మాభిక్షం ఆయన జయంతులు విజయ ఉత్సవాలు జరపాలి.ఈ కార్యక్రమంలో గీతా పనివార సంఘం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు గాదగాని మాణిక్యం గీతా పనివార సంఘం నాయకులు బోలగాని లక్ష్మీనారాయణ,గడ్డం అంజయ్య,వంగాల మల్లేష్,గడ్డం రమేష్, సీసా ఇస్తారి,గడ్డం జహంగీర్,గడ్డం శీను, ఎరుకలి చంద్రయ్య,తాళ్లపల్లి



వెంకటయ్య,వంగాల మల్లేష్,గాజుల స్వామి సీసారాములు,బోలగాని రాములు,కొరకటి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ బిక్షం ఆశయాలను కొనసాగిస్తాం

### -పోలపాక యాదయ్య



వలిగొండ ఫిబ్రవరి 15 (నిజం చెపుతాం)మండల కేంద్రంలో కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం 103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మాట్లాడుతూ అప్పటి నైజాం రాచరిక వ్యవస్థపై తిరుగుబాటు చేసిన గొప్ప మహాయోధుడు, పీడిత ప్రజల విముక్తికై తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొనసాగించి ఆనాటి నైజం నవాబును ఎదిరించిన వీర యోధులు ఆ రోజుల్లో ఆర్య సమాజంతో పాటు 1940 విద్యార్థుల సమస్యలు పాస్టర్ల సమస్యలు, దున్నేవాడికి భూమి అన్నట్లుగా గీసే వాడిదే చెట్టు అనే నినాదం కూడా ఇచ్చాడు. అనేక ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్య పరచి రాచరిక వ్యవస్థను కూలదొయ్యడంలో ప్రముఖమైన నాయకత్వం వహించాడని ఆయన గుర్తుచేశారు. అప్పటి నైజాం రాచరిక వ్యవస్థ పై ప్రజలను చైతన్య పరచి తిరుగుబాటు చేశారు. పీడిత ప్రజల విముక్తికై తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొనసాగించి ఆనాటి నైజం నవాబును ఎదిరించిన వీర యోధుడు కామ్రేడ్ ధర్మ బిక్షం అని అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు పార్లమెంటు సభ్యులుగా, కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులుగా ప్రజలకు అనేకమైన సేవలు అందించరాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మచ్చ లక్ష్మినారాయణ, బొడిగ సుదర్శన్, పారుపల్లి నరసింహ, చొప్పరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ భిక్షం

### - సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి



చౌటుప్పల్, ఫిబ్రవరి 15(నిజం చెపుతాం) నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పీడిత ప్రజల విముక్తికై పోరాటం నడిపిన స్వాతంత్ర సమరయోధుడు,మాజీ పార్లమెంటు సభ్యుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం అని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి అన్నారు.ధర్మ బిక్షం "103' వ జయంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి,భుక్తి, విముక్తి,కొరకై నైజాం నవాబును ఎదిరించి తెలంగాణను విముక్తి చేయడంలో ధర్మ బిక్షం పాత్ర మరువలేనిదని, వేలాది ఎకరాల భూమిని భూస్వాముల నుండి పేదలకు పంచారని, భారతదేశంలో గీత వృత్తి రక్షణకై గీసే వానికి చెట్టు అనే నినాదంతో గీత కార్మికులకు అండగా నిలబడ్డారని నల్లగొండ జిల్లాలో విద్యార్థి సంఘాన్ని స్థాపించి హాస్టల్ ను ఏర్పాటుచేసి అనేకమంది విద్యార్థుల్ని చైతన్యం చేసిన నాయకుడు ధర్మబిక్షం అని అన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడుసార్లు ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా ఈ ప్రాంత ప్రజల సాగు తాగునీరు సమస్యలను పరిష్కరించడంలో ఎంతో కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడత రామలింగం,నీళ్ల బిక్షపతి,కొండూరు వెంకటేష్,బద్దుల సుధాకర్,టంగుటూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను ఆత్మగౌరవం,స్వయంశక్తితో ఎదిగేందుకు కృషి చేసిన సంత్ సేవలాల్ మహరాజ్




గోపాల్పేట మండల్ రిపోర్టర్ తేదీ 15 శనివారం (నిజం చెబుతాం)గోపాల్పేట మండలం కేంద్రంలోని లక్ష్మీ తాండలో సంతు సేవాలాల్ జయంతి నిర్వహించడం జరిగింది బంజారా ప్రజలకు సంత్ సేవాలాల్ సేవలు చిరస్మరణీయంగా గుర్తుండిపోతాయని సంత్ సేవాలాల్ సేవాసమితి వారు పేర్కొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గోపాల్పేట మండలం బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు పాల్గొని లక్ష్మీ తాండ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో లక్ష్మీ తండా ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతంగా నిర్వహించడం జరిగింది

# డాక్టర్ హరిప్రియ రెడ్డి సీసీఐ జాతీయ కార్యనిర్వాహక సభ్యురాలిగా నియామకం



## - డాక్టర్ హరిప్రియ రెడ్డి సిసిఐ జాతీయ సభ్యురాలు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 15 (నిజం చెపుతాం)డాక్టర్ హరిప్రియ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా రాయలసీమలో పుట్టి పెరిగారు, శ్రీ సురేష్‌కుమార్ రెడ్డి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇన్‌ఫ్రా భార్య. తమిళనాడు గ్రామీణ సంక్షేమ శాఖ, ఆమె వ్యవసాయ వ్యాపారం మరియు వీగన్ ఫుడ్ చైన్ ఆధారంగా పనిచేసే ఎం ఎన్ సి అయిన మహాసంవిత్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వ్యవస్థాపక డైరెక్టర్లలో ఒకరు. గత 22 సంవత్సరాలుగా ప్రఖ్యాత పోషకాహార నిపుణురాలు మరియు ఆమె 2017 నుండి ఇండియన్ డైటెటిక్ అసోసియేషన్ పాండిచ్చేరి చాప్టర్‌కు అధ్యక్షురాలిగా ఉన్నారు మరియు 2019 నుండి ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ పాండిచ్చేరి చాప్టర్ కింద నెట్‌ప్రోఫాన్ కన్వీనర్‌గా పనిచేస్తున్నారు. హైదరాబాద్ జిల్లా రెడ్ క్రాస్ బ్రాంచ్‌కు న్యూట్రిషన్ అండ్ హెల్త్ కేర్ కన్వీనర్‌గా వివిధ సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిర్వహించారు మరియు వివిధ సమావేశాలలో ముఖ్య అతిథిగా అధ్యక్షత వహించారు, ఆహార భద్రత మరియు ఆహార కల్తీపై ప్రసంగాలు చేశారు మరియు వివిధ ఈట్ రిచ్ మేళా కార్యక్రమాల ద్వారా అవగాహనలో ఒక మైలురాయిని సృష్టించారు మరియు వివిధ పాఠశాలలు మరియు కళాశాలలలో ప్రత్యేకమైన పోషకాహార ఆహారం మరియు ఫుడ్ లేబులింగ్ అవగాహన వర్క్‌షాప్‌లను నిర్వహించారు మరియు దీని గురించి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామ స్థాయిలో పోషణ్ అభ్యాస్ మరియు స్వస్థ్ భారత్ పథకాలు, ఇక్కడ వేలాది మందికి తక్కువ ధరకు కాలానుగుణ పోషకాహారం గురించి శిక్షణ ఇవ్వబడింది. "దేశీ ఖావో స్వస్థ్ రహో" (స్థానికంగా తినండి ఆరోగ్యంగా ఉండండి) అనే పదాన్ని వ్యాప్తి చేయడంలో మరియు నారీ స్వస్థ్ హీ ఘర్ పరివార్ కి స్వస్థ్ పై, వివిధ రోజువారీ వస్తువులపై ఆహార లేబులింగ్ యొక్క ప్రాముఖ్యతపై తీవ్రంగా పనిచేశారు. ఆంధ్ర ప్రదేశ్ లోని వివిధ జిల్లాల్లో వారి ఆహార పద్ధతుల ప్రకారం పిడిఎస్ గురించి సర్వే నిర్వహించారు.



చిరుధాన్యాలతో సూక్ష్మపోషకాల బలవర్ధకతపై ప్రత్యేకంగా పనిచేశారు. మోడీ జీ స్వస్థ్ హీ సేవ గురించి తీవ్రంగా పనిచేశారు. పూర్తి కల్తీపై వివిధ వర్క్‌షాప్‌లతో ఈట్ రైట్ ఇండియా... ఈట్ రైట్ ఇండియా, మా గురువు మరియు సీసీఐ ప్రధాన పోషకుడు డాక్టర్ అనంత్ శర్మ జీకి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. సీసీఐ జాతీయ అధ్యక్షుడు శ్రీమతి ప్రీతి ప్రమోద్ రే పాండ్యా జీ, సీసీఐ పోషకుడు డాక్టర్ అరుణ్ జీ, సెల్వరాయ్ సర్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సీసీఐ, శ్రీమతి శివ పార్వతి గారు జాతీయ సీనియర్ కార్యదర్శి మరియు చదలవాడ హరిబాబు సర్ జాతీయ వారీ అధ్యక్షుడు సీసీఐ, శంకర్‌లాల్ జీ రాష్ట్ర అధ్యక్షుడు క్యాట్కో, మామిడిభీంరెడ్డి చైర్మన్ రెడ్‌క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ మరియు ఎల్లప్పుడూ "వినియోగదారుడే రాజు" అనే మాటకు కట్టుబడి ఉంటుంది.

# ఉచిత స్కూటీ హామీ అమలుపైన పోస్ట్ కార్డు ఉద్యమం!!



## - బిఆర్ఎస్వి హేమంత్ ముదిరాజ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి15 (నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా 23 మే 2023 సరూర్ నగర్ స్టేడియంలో యూత్ డిక్లరేషన్ పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించి 18 ఏళ్లు నిండిన ప్రతి అమ్మాయికి ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని ప్రకటించిన ఏఐసీసీ ప్రధానకార్యదర్శి ప్రియాంకగాంధీ మాయమాటలతో రాష్ట్రంలో ఉన్న విద్యార్థినిల కుటుంబాలు కోటి ఆశలతో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు గద్దెనెక్కి 14 నెలలు గడుస్తున్న ఉచిత స్కూటీ లా ఊసెత్తడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీల హామీను సాధించేంత వరకు పోస్ట్ కార్డుల ద్వారా నిరసన తెలియజేసి పెద్దఎత్తున ఉద్యమించి విద్యార్థినిలకు హక్కుగా రావలసిన ఉచిత స్కూటీలను కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి సాధించుకుందాం.

# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు..



## - సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 15 (నిజం చెపుతాం)రాజీనామా చేసి మళ్ళీ గెలవండి కేటీఆర్ కు సవాల్ విసిరిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని, ఇల్లు నిర్మించుకుంటామనే భరోసా ఉన్న వారంతా ఇళ్ల నిర్మాణం చేపట్టుకోవచ్చుననీ...సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా,రైతు ఆత్మీయ భరోసా ప్రతి%ఐ% ఒక్కరికి అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారిని రాజీనామా చేయాలంటూ ఇటీవల కేటీఆర్ మాట్లాడిన మాటలకు ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు.దమ్ముంటే తండ్రి కొడుకులు బావ ముగ్గురు రాజీనామాలు చేసి మళ్లీ గెలవాలని మీకు డిపాజిట్లు కూడా గల్లంతవ్వడం ఖాయమని ఖాయమని ఆయన సవాల్ విసిరారు.పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిన మీరు నేడు గ్రామ గ్రామాన హరికథలు చెప్తే నమ్మేవారు ఎవరూ లేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అధికారం కోల్పోయిన నాయకులు గ్రామాల మీద పడి అబద్ధాలు ప్రచారం చేస్తూ తిరుగుతున్నారని అటువంటి వారిని ఎవరు నమ్మరాదని ఎమ్మెల్యే సూచించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి జెడ్పిటిసి వరకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన వనపర్తి మండలం, వనపర్తి పట్టణానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెప్పులను లబ్ధిదారులకు అందజేశారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ విస్తృత తనిఖీలు



గోపాల్పేట మండల్ రిపోర్టర్ తేదీ 15 శనివారం (నిజం చెబుతాం) గోపాల్పేట మండలం కేంద్రంలోని తాడిపర్తి శివారులో గోపాల్పేట పోలీస్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వాహనాల తనిఖీలు చేయడం జరిగింది స్థానిక ఎస్సై నరేష్ కుమార్ గారు వాహనదారులను హెల్మెట్ కచ్చితంగా పెట్టుకోవాలని ఆదేశించడం జరిగింది కార్యక్రమంలో స్థానిక ఎస్సై నరేష్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది

# ఏసీబీ పేరిట రాజపేట తహసీల్దార్‌కి టోకరా

## -తహసీలార్ డబ్బు పంపించిన తీరుపై చర్చ జరుగుతుంది

రాజపేట,ఫిబ్రవరి15(నిజం చెపుతాం)రాజపేట మండలంలో సైబర్ క్రిమినల్స్ కలకలం లేచింది. ఏకంగా తాసిల్దార్ కి ఫోన్ చేసి నేరగాళ్లు రూ. 3 లక్షల 30 వేలు వసూలు చేశారు. అవినీతి నిరోధక శాఖ అధికారుల పేరు చెప్పగానే సదురు అధికారి డబ్బులు అకౌంట్ నుండి బదిలీ చేసినట్లు తెలుస్తుంది. లంచ గోండి ప్రభుత్వ అధికారులకు కు ఏసీబీ అధికారులంటే వెన్నులో వణుకు పుడుతుంది జీతాలు చాలక లంచాలకు అలవాటు పడ్డ ప్రభుత్వ అధికారులను లంచాలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ సంఘటన లు ఎన్నో చూసాం కానీ దానికి భిన్నంగా యాదాద్రి జిల్లా రాజాపేట తహసీల్దార్ గా పనిచేస్తున్న దామోదర్ కు ఇటీవల కాలం లో ఏసీబీ అధికారులమని ఫోన్ చేసి బెదిరి డబ్బులు లేకుంటే అరెస్ట్ చేస్తామని బెదిరించారు. కొద్ది రోజుల తర్వాత తీరా నకిలీ గాళ్లనీ తెలటం తో సైబర్



క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు తహసీల్దార్ దామోదర్.. ఈ సంఘటన తెలుసుకున్న రాజాపేట ప్రజలు దామోదర్ అవినీతి కి అంతేలేదని నిజాయితీ గల అధికారి ఐతే ఫోన్ లో బెదిరింపులకు బయపడి ఇలా డబ్బులు ఇవ్వడని అంటున్నారు.తహసీల్దార్ దామోదర్ పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఏసీబీ అధికారుల సుమోటోగా కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టాలని కోరుకుంటున్నారు తహసీల్దార్ దామోదర్ పెదల రక్తం తాగి రాజాపేట తహసీల్దార్ ఆఫీస్ను లంచాలు ఇస్తేనే పనులు జరిగేలా మార్చాడానికి అంటున్నారు తహసీల్దార్ దామోదర్ కు లంచాలు ఇచ్చిన రైతులు ఉన్నారని ఏసీబీ అధికారులు రాజాపేట తహసీల్దార్ ఆఫీస్ పై దాడులు నిర్వహిస్తే దామోదర్ అవినీతి బట్టబయలు అవుతుందని డిమాండ్ చేస్తున్నారు. ఎందుకు ఇచ్చారు..? సైబర్ క్రిమినల్స్ ఏసీబీ పేరు చెప్పగానే సదరు అధికారి రూ. 3 లక్షల30 వేలు డబ్బులు అకౌంట్లోకి పంపడం వెనక ఆంతర్యం ఏంటన్న చర్చ కూడా సాగుతుంది. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తాసిల్దార్ పై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

## - వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 15 (నిజం చెపుతాం)సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను శనివారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగవరం గ్రామ శివారులోని సేవా లాల్ భవన్ లో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల ఉన్న తాండాల నుండి గిరిజనులు హాజరు కాగా లంబాడి మహిళలు తమ సాంప్రదాయ దుస్తులతో వేడుకలకు హాజరయ్యారు.ముందుగా సేవాలాల్ మహారాజ్, మేరమ యాడి దేవతకు మహాబోగ్ (హెూమం) కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి లంబాడి పూజారులు రాజ్ పవార్, బిక్ష్యా నాయక్ తో కలిసి సాంప్రదాయ బద్ధంగా హెూమంలో నెయ్యి, కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు.జిల్లాలోని సమస్త ప్రజలు ఆయురారోగ్యాలు, ధన ధాన్యాలతో వర్ధిల్లె విధంగా ఆశీర్వదించాలని ప్రార్థించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో శాసన సభ్యులు మాట్లాడుతూ దేవాలాల్ అందరికీ ఆదర్శప్రాయుడని, జీవ హింస చేయరాదని, అబద్ధం మాట్లాడవద్దు, దొంగతనాలు చేయవద్దు, మాంసాహారం చేయవద్దని బోధించారని గుర్తు చేశారు.సేవాలాల్ 286వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, ఇందుకు రాష్ట్రంలో రూ. 3.00 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గానికి రూ. 2.68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. తన నియోజకవర్గంలో సేవా లాల్ దేవాలయాన్ని నిర్మించేందుకు అదేవిధంగా ఇప్పుడు ఉన్న సేవా లాల్ భవన్





అన్ని వసతులతో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ దేవతను మెప్పించి చనిపోయిన తన ఎద్దులను, గుర్రాన్ని బతికించుకొని తాను మెరామ యాడికి సేవకుడు అయిన సేవాలాల్ చాలా గొప్ప పుణ్యాత్ముడని కొనియాడారు. దౌర్జన్యానికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడని అన్నారు.దొంగతనాలు చేయొద్దు, మాంసాహారం తినొద్దు అని బోధించారని గుర్తు చేశారు. గిరిజనులు కష్టపడే తత్వం గలవారని బి.సి లో ఉన్న బంజారాలను 1956 లో అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఎస్టీ జాబితాలో చేర్చారని, తద్వారా వారికి ఉద్యోగాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్ పొందుతున్నారని అన్నారు.చదువుతోనే అభివృద్ధి సాధించవచ్చని అందువల్ల ప్రతి బంజారాలు చదువుకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత చదువులు పొందాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, గిరిజనులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వనపర్తి జిల్లాకు ఎస్టీ గురుకుల పాఠశాల తీసుకురావడంలో కృషి చేశానని గుర్తు చేశారు.గిరిజనుల్లో శంకర్ నాయక్, జాత్రు నాయక్, వాల్యా నాయక్ సైతం మాట్లాడారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పి. సీతారాం నాయక్, గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బా రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపిపి కిచ్చా రెడ్డి, గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు చంద్రు నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అర్జున్ నాయక్, మాజీ జడ్పీటిసి హనుమంతు నాయక్, వి. రాధా కృష్ణ, సూర్య నాయక్, కృష్ణా నాయక్, గిరిజన ఉద్యోగులు, గిరిజన మహిళలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేతలు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 15 (నిజం చెపుతాం) జల్లెల చిన్నారెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుని కలసిన బి.ఆర్.ఎస్ బృందం.మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషి చేసి సాధించిన బైపాస్ రోడ్డు,పాలిటెక్నిక్ దురస్థు,వసతి గృహాల పునః నిర్మాణం వంటి అభివృద్ధి పనులు నిలిచిపోయాయని బైపాస్ రోడ్ కోసం 73కోట్లు,పాలిటెక్నిక్ దురాస్తు కోసం 22కోట్లు మంజూరు అయినాయని వాటిని వెంటనే ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.అదేవిధంగా మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సాధించిన ఐ.టి టవర్ నిలబెట్టినందుకు ధన్యవాదాలు తెలపడం జరిగింది.స్పందించిన గౌరవ చిన్నారెడ్డి ముమ్మాటికీ ఐ.టి.టవర్ మంజూరు నిరంజన్ రెడ్డి కృషి అని భవిష్యత్తు తరాలకోసం నిలబెట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా బై పాస్ రోడ్డు మరియు పాలిటెక్నిక్ పునః నిర్మాణం నిలిచిపోయిన పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వినతి పత్రం సమర్పించిన వారిలో బి.ఆర్.ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్.తిరుమల్,మండల యువత అధ్యక్షులు చిట్యాల.రాము,మైనార్టీ సెల్ అధ్యక్షులు జోహేబ్ హుస్సేన్,వజ్రాల.రమేష్ ఉన్నారు.



# టీబీ నిర్మూలన కోసం 100 రోజులపాటు విస్తృత ప్రచారం



గోపాల్ పేట్  మండలం రిపోర్టర్ ఫిబ్రవరి 15  (నిజం చెబుతాం)నేడు గోపాల్పేట్ మండల్ జయన్న తిరుమలాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో జయన్న తిరుమలాపూర్ మరియు మున్ననూరు గ్రామస్థులకు 106 మందికి ఎక్సరేలు తీయగా (1)ఇద్దరికి వ్యాధినిర్ధారణ అయింది .వీరికి వెంటనే టిబి నివారణకు మందులు ఇవ్వడం జరిగింది.10 మందికి వ్యాధి నిర్ధారణ నిమిత్తం తెమడను సేకరించి, ల్యాబ్ కు పంపించడం జరిగిందని, వైద్యాధికారిణి డాక్టర్, కృష్ణకుమారి,డాక్టర్,చాంద్ పాషా, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్, జి. సిద్ధాగౌడ్, తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఎం.ఎల్ హెచ్పి  డాక్టర్ జి. పుష్పలత,నాగమణి హెచ్ ఎస్,గంధం రత్నయ్య,ప్రవీణ్ టిబి,సూపర్వైజర్లు,లక్ష్మీనారాయణ,షేక్ ఖాజా ఎక్సరే టెక్నీషియన్లు,బలీ శ్వరి,కృష్ణవేణి హెచ్ ఏ,మరియు హెచ్ ఏఆశలు పాల్గొన్నారు.

# ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేతలు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 15 (నిజం చెపుతాం)జిల్లెల చిన్నారెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుని కలసిన బి.ఆర్.ఎస్ బృందం.మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషి చేసి సాధించిన బైపాస్ రోడ్డు,పాలిటెక్నిక్ దురస్థు,వసతి గృహాల పునః నిర్మాణం వంటి అభివృద్ధి పనులు నిలిచిపోయాయని బైపాస్ రోడ్ కోసం 73కోట్లు,పాలిటెక్నిక్ దురాస్తు కోసం 22కోట్లు మంజూరు అయినాయని వాటిని వెంటనే ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.అదేవిధంగా మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సాధించిన ఐ.టి టవర్



నిలబెట్టినందుకు ధన్యవాదాలు తెలపడం జరిగింది.స్పందించిన గౌరవ చిన్నారెడ్డి ముమ్మాటికీ ఐ.టి.టవర్ మంజూరు నిరంజన్ రెడ్డి కృషి అని భవిష్యత్తు తరాలకోసం నిలబెట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా బై పాస్ రోడ్డు మరియు పాలిటెక్నిక్ పునః నిర్మాణం నిలిచిపోయిన పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వినతి పత్రం సమర్పించిన వారిలో బి.ఆర్.ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్. తిరుమల్,మండల యువత అధ్యక్షులు చిట్యాల.రాము,మైనార్టీ సెల్ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్,వజ్రాల.రమేష్ ఉన్నారు.

# యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**- యాదవ సంఘం అడహాక్ కమిటీ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 15(నిజం చెపుతాం)యాదవులు ఆర్థికంగా, సామజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని  యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.శనివారం కథలాపూర్ మండలంలోని అంబారి పేట్ గ్రామంలో యాదవ సంఘ సమావేశాన్ని నిర్వహించి యాదవుల ఐక్యత, సమస్యల పరిష్కారం, సభ్యత్వాల ద్వార సంఘ బలోపేతం, జనాభా దామాషా ప్రకారం యాదవులకు దక్కాల్సిన హక్కులను సాదించుకోవడం తదితర విషయాలు చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం అంబారిపేట యాదవ సంఘ సభ్యులు మొత్తం 70 మంది సభ్యత్వాలు తీసుకోగ వారికి సభ్యత్వ రసీదులను కథలాపూర్ మండల ఇంచార్జిలు రాచర్ల రవి యాదవ్,



మ్యాదరవేని రామాంజనేయులు యాదవ్, బర్ల మధు యాదవ్ లతో కలిసి జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అందించారు. ఈకార్యక్రమంలోయాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా, మండల ఇంచార్జిలు రాచర్ల రవి యాదవ్,మ్యాదరవేని రామాంజనేయులు యాదవ్, బర్ల మధు యాదవ్, కల్లూరి రమేష్ యాదవ్,యాదవ సంఘ సభ్యులుపాపానవేణి గంగాధర్ యాదవ్,పాలకని సత్తయ్య యాదవ్,గంగాధర్ యాదవ్,గంగుల రాజేందర్ యాదవ్ రమేష్ యాదవ్,దేవేందర్ యాదవ్,సేరు రాజం యాదవ్,జంగా నవీన్ యాదవ్, గాధం సత్తయ్య యాదవ్,బోటుకు రాజేశం యాదవ్,పాపానవేణి శ్రీకాంత్ యాదవ్, సురేష్ యాదవ్,మహేష్ యాదవ్,గోస్కుల గౌరయ్య యాదవ్,సురేష్ యాదవ్,మిద్దె నారాయణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,పోతర్ల మల్లేశం యాదవ్,పెద్ద సుమలత యాదవ్, మల్లమ్మ యాదవ్,జల యాదవ్,సుమలత యాదవ్,  కవిత యాదవ్ నర్సయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మరిగడ్డ గ్రామ ప్రజలను అభినందించిన ఏ.ఎస్.పి శేషాద్రి రెడ్డి



చందుర్తి ఫిబ్రవరి 15(నిజం న్యూస్): చందుర్తి మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో సిసి కెమెరాలు ప్రారంభోత్సవం జరిగింది.  ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఏస్పి శేషాద్రి రెడ్డి  హాజరై సిసి కెమెరాలు ప్రారంభోత్సవం చేశారు. గ్రామాల్లో నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం  ఏ.ఎస్.పి శేషాద్రి రెడ్డి మాట్లాడుతూ....  మర్రిగడ్డ గ్రామ ప్రజలను అభినందిస్తూ ప్రతీ గ్రామం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాల వల్ల దొంగతనాలు జరగకుండా ఉంటాయని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల నేర నియంత్రణ జరుగుతుందిని, నేర విచారణ లో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి అని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగప డతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, ప్రొబెషనల్ ఎస్సై అనిల్ కుమార్,  పోలీస్ సిబ్బంది, మర్రి గడ్డ గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం  జోగాపూర్ రామాలయం

**- దగ్గర చందుర్తి మండల విస్తృత స్థాయి సమావేశం**

చందుర్తి ఫిబ్రవరి 15(నిజం న్యూస్): జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మ్యాకల పరుశురాం సూచన మేరకు చందుర్తి మండల అధ్యక్షులు అమర బండ ప్రసాద్ ఆధ్వర్యంలో బీసీ ముఖ్య నాయకుల మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మ్యాకల పరుశురాం మాట్లాడుతూ.. బీసీలు నూటికి 60 శాతం ఉన్న విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో తమ వాటా తమకు దక్కేవరకు పల్లె పల్లెనా బీసీలంతా ఏకతాటి పైకి వచ్చి బీసీల హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. మన పిల్లల భావితరాలు బాగుండాలంటే బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం గ్రామ గ్రామాన బీసీ ఉద్యమం చేపట్టాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా వెంకట్ రాములు, జిల్లా మహిళా అధ్యక్షులు నాగారం కొమరవ్వ, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సబ్బు ఏలేందర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బిల్లా వాణి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు కోడం రవి, వేములవాడ రూరల్ మండల అధ్యక్షురాలు పండుగ గంగా, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షురాలు బాధా పోషవ్వ, జిల్లా మహిళా కార్యదర్శి జక్కని త్రివేణి, చందుర్తి ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్ , ఉపాధ్యక్షులు హనుమయ్య చారి, కోశాధికారి తిప్పని శ్రీనివాస్, అధికార ప్రతినిధి మాట్కం మల్లేశం, మండల కార్యదర్శి బొరిగె ప్రసాద్, సౌది ఇంచార్జ్ గడ్డం రమేష్ (చంటి), రుద్రంగి మండల అధ్యక్షులు మీసాల మల్లేష్ పటేల్, వీర్నపెల్లి మండల




అధ్యక్షులు పరమల  మలేష్ యాదవ్, బోయిన్పల్లి మండల అధ్యక్షులు పెంచాల మహేష్, వివిధ  గ్రామ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడల్లో గెలుపొందిన పర్వతగిరి గురుకుల విద్యార్థిని ఏం. రుచిత

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 15 నిజం చెప్పుతా%శీ% వరంగల్ పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అండ్ కళాశాలకు చెందిన ఎం. రుచిత ఫస్ట్ ఇయర్ ఎంబిబిఎస్ చదువుతున్న రుచిత బీహార్ లోని పట్నాలో పాటలు పుత్ర స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తేదీ. 10.11.12.13. తేదీలో జరిగిన జాతీయస్థాయి ఫెన్సింగ్ గేమ్ లో రుచిత గెలుపొందడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల అండ్ కళాశాల ప్రిన్సిపాల్ పి.అపర్ణ మాట్లాడుతూ




విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో ముందుండాలని  అన్ని క్రీడల్లో విద్యార్థులు పాల్గొని తల్లిదండ్రులకు  ఉపాధ్యాయ బృందానికి కళాశాల అండ్ పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు.విద్యార్థులు ఎవరైనా స్టేట్ లెవెల్ లో గాని జాతీయ లేవల్ గాని గేమ్స్ లో రాణించే విద్యార్థులకు నా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని ప్రిన్సిపాల్ పి అపర్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అండ్ కళాశాల పేరెంట్స్ కమిటీ  చైర్మన్ ఇల్లందుల రాణి వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి  పేరెంట్స్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి బిర్రు  కరుణాకర్ పసునూరి భాస్కర్ ఉపేందర్ పోనుగంటి స్వామి శ్రీవిద్య మల్లికార్జున్ మాదాసి కృష్ణ మాట్లాడుతూ జాతీయస్థాయిలో గెలుపొందిన  ఎం రుచిత కు అభినందనలు తెలిపినారు.

# మహాత్మ జ్యోతి రావు పూలె, గిరిజన సంక్షేమ హాస్టల్ సందర్శన

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15,( నిజ%శీ% న్యూస్,)జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలె, గిరిజన సంక్షేమ హాస్టల్ ను కలెక్టర్ శనివారం  మధ్యాహ్నం భోజన సమయంలో  సందర్శించి పరిశీలించారు. ముందుగా మహాత్మ జ్యోతి రావు పూలె హాస్టల్ లోని డైనింగ్ హాల్ ను వంటగదినిపరిశీలించారు.విద్యార్థులకు  అందించే  ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు, అక్కేడే వున్న 10వ తరగతి  విద్యార్థి శశి మానేంద్ర ను  సాయంత్రం అందించే స్నాక్స్ ఆహారం, చదువు గూర్చి అడిగి తెలుసుకున్నారు.అనంతరం గిరిజన సంక్షేమ హాస్టల్ బాయ్స్ ను సందర్శించారు, డైనింగ్ హాల్ ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ తెలుసుకున్నారు. టాయిలెట్లు, చేతులు కడిగే పంపు వద్ద వున్న  అపరిశుభ్రమైనా వాతావరణం  వెంటనే తొలగించాలాన్నారు. పదవ తరగతి విద్యార్థులు,ప్రభాస్ పవన్ కళ్యాణ్, చరణ్ సాయిలతో మాట్లాడుతూ, హాస్టల్ లో కల్పిస్తున్న సదుపాయాలపై, వారికి అందుతున్న ఆహారం,విద్య పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.వసతి గృహాలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. షెడ్యూలు ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు.ప్రతి సబ్జెక్టు వారిగా ఉత్తమ ఫలితాలు సాధించుటకు సిబ్బంది కృషి చేయాలన్నారు.వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట సంబంధిత వసతి గృహాల ప్రిన్సిపల్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి తదితర సిబ్బంది




పాల్గొన్నారు.

# విశ్వ గోర్ బంజారా జాతి ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

**- సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర**
**- పాలకుర్తిలో సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**

తొర్రూర్ ఫిబ్రవరి 15 (నిజం చెప్పుతాం)ప్రపంచ దేశాలలో ఉన్న బంజారాల విశ్వ గురువు, ఆధ్యాత్మికవేత్త, గొప్ప సంఘసంస్కర్త, ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను తొర్రూరు పట్టణ కేంద్రంలో  సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూజలు చేసి సంస్కృతి సాంప్రదాయా బద్దంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పట్టణ కేంద్రంలో శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు మాట్లాడుతూ పిలవగానే బంజారా జాతి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, బంజారా ప్రజలు తండోపతండాలుగా వచ్చి తొర్రూర్ లో సేవాలాల్ మహారాజ్ జయంతి శోభాయాత్రను ఘనంగా నిర్వహించడం జాతి ఐక్యతను సంస్కృతి సాంప్రదాయాలను కట్టుబొట్లను కాపాడుకోవడానికి నిదర్శనం అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క బంజారా లు కట్టుబడి ఉండాలని ఏకాదన్న నినాదాలు ముందుకు తీసుకుపోవాలని ప్రతి ఒక్క బంజారాకు పిలుపునిచ్చారు. బంజారా ప్రజల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో బంజారాలకు చోట కల్పించాలని అన్నారు.పాలకుర్తిలో సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. తొర్రూర్ లో బంజారా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ అన్ని జాతుల ప్రజలకి ఆదర్శప్రాయుడని , నమ్మిన సిద్ధాంతం కోసం జాతిని జాగృతం చేయడం కోసం ఎంతగానో శ్రమించాడని బంజారా ప్రజల ప్రతి సమస్యను ప్రజా పాలన ఈ ప్రభుత్వంలో తీరుతాయని ఇందిరమ్మ రాజ్యం బంజారాల వల్లే వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలోమలిదశ తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలోతు బిక్షపతి నాయక్ ,ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సోమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షులు సుంచు సంతోష్,  డి ఎం హెచ్ ఓ డాక్టర్ గుండాల మురళీధర్,  జై సింగ్ నాయక్, కొమ్మనపల్లి తండా గ్రామ




సర్పంచ్ పాడియా రమేష్, పెద్ద మంగ్యా తండా మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్ ,జాటోతు సాయి కృష్ణ, ఈదునూరి ప్రసాద్ ,టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గూగులోతు విజయ్ నాయక్, ఎం సిపిఐ పార్టీ రాయపర్తి మండల కార్యదర్శి అరుణ్ నాయక్,సేవాలాల్ సేన జనగామ జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్ నాయక్, జాటోతూ వెంకన్న, గిరిజన నేతలు సూర్య ప్రకాష్, అనిల్ నాయక్,జాటోతు శ్రీకాంత్, దాసు, ప్రవీణ్, నవీన్, బాలాజీ, బంజారా మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH  Printed at  CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana.  Editor: KAMELLA KANTHAIAH.  RNI. No:TELTEL/2022/83478.  Cell:9848581888.  Email Id: varshaspurthi@gmail.com.

## తెలంగాణ రాష్ట్రానికి వన్నె తెచ్చిన మహబూబాబాద్ పోలీస్ అంజయ్య




**- అల్ ఇండియా లో సిల్వర్ మెడల్ పొందిన అంజయ్య ను అభినందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15, (నిజం న్యూస్)రెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఎస్పి రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఈనెల ఫిబ్రవరి 10నుండి15 తారీఖున ఝూర?ండ్ రాష్ట్రం రాంచీ లో జరిగిన 68 వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో ఆంటీ సబటేజ్ చెక్ రూమ్ సర్చ్ విభాగం వివిఐపి, విఐపి నివాసం ఉండే రూంను ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చకునే విధానంలో తెలంగాణా తరుపున పాల్గొన్న అంజయ్యకు సిల్వర్ మెడల్ ఝూర?ండ్ ఐజి ఎస్.కే సిన్హా చేస్తులమీదుగా అందుకున్నారు. ఇందుకు మహబూబాబాద్ జిల్లా తరుపున జిల్లా సూపర్ఇండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రాంనాద్ కేకన్ రిజర్వు డి.ఎస్.పి శ్రీనివాస్ విజయ్ ప్రతాప్,అడ్మిన్ రిజర్వు ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్ బాంబు స్వ్కాడ్ సిబ్బంది ఆంజయ్యకు అభినదలు తెలియజేశారు.

## ఆరు గ్యారంటీ అమలు కై న్యూ డెమోక్రసీ చలో హైద్రాబాద్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

గార్ల,ఫిబ్రవరి15, నిజం న్యూస్:- స్థానిక గార్ల పట్టణంలోని న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో,పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ సక్రు ఆధ్వర్యంలోఛలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయటం జరిగింది.అనంతరం శక్రు మాట్లాడుతూ,సీపీఐ యం.యల్ న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలుకై, సకాలంలో రైతు భరోసా అమలుకై,అర్హులందరికీ డబుల్ రూమ్ ఇండ్ల సాధనకై,యువకులకు ఏటా రెండులక్షల ప్రభుత్వ ఉద్యోగాల హామీ సాధనకై,పోడ భూముల పట్టాల మంజూరికై,నెలకు 4000/-ల రూపాయల చేయూత ఫించన్ కొరకై,గృహ జ్యోతి,మహాలక్ష్మి,మరియు గృహ జ్యోతి పథకాల



హామీల అమలుకై సర్కార్ అవలంభిస్తున్న మొండి వైఖరికి వ్యతిరేకంగా ప్రజా డిమాండ్స్ సాధన కొరకు ఈనెల 20 వ తారీఖున హైదరాబాద్ లో ప్రజా ప్రదర్శన,బహిరంగ సభ ఉంటుందని,ఈ కార్యక్రమానికి ప్రజలు,పార్టీ కార్యకర్తలు గార్ల మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,కార్యదర్శులు సూత్రపు మనోహర్, మట్టపల్లి వీరభద్రమ్, పార్టీ మండల నాయకులు గౌని భద్రయ్య,మాలోత్ మాన్య,ఇర్రి రవి,బి.మంగిలాల్,జీ.శంకర్,జీ.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ స్ఫూర్తితో పేద గిరిజన విద్యార్థులకు నోట్ బుక్లు పంపిణీ

**- గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, గుగులోత్ కిషన్ నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15,( నిజం న్యూస్)మానుకోట జిల్లా పట్టణ శివారు సాలర్ తండాలోని మండల ప్రజా పరిషథ్ ప్రాథమిక పాఠశాలలో గిరిజన చైతన్య వేదిక అధ్యక్షులు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమం లో భాగంగా పేద గిరిజన విద్యార్థులకు నోట్ బుక్, పుస్తకాలు, పెన్సిల్, పెన్నులను ప్రధానం చేయడం జరిగింది. గిరిజన చైతన్య వేదిక అధ్యక్షులు కిషన్ నాయక్ మాట్లాడుతూ, శ్రీ సంత్ సేవాలాల్ స్ఫూర్తితో విద్యార్థులు చదువుకోవాలని భారతదేశంలోని వేల సంవత్సరాలుగా బంజారా ల ఆరాధ్య దైవంగా ఉన్నారు .అలాగే మహిళల చైతన్య కోసం విద్య కోసం సామాజిక మార్పు కోసం బంజారా జాతి విజ్ఞానమ్ కోసం ఎంతో కృషి చేసిన మహానాభావుడు అని కొనియాడారు. సమాజంలో బంజారాలు ధర్మం కోసం పనిచేయాలని జాతి మేల్కొల్పులో భాగస్వాములు కావాలని తెలిపారు. సేవాలాల్ జయంతి జరుపుకివడమే ముఖ్యం కాదు సేవాలాల్ మహారాజ్ ఆశయాలను మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పేదలకు అనాధ లకు విద్యార్థుల కు సహాయ సహకారం అందించాలని విద్యలో విద్యాభి వృద్ధి లో ఎదుగుదలకు తోడ్పాడాలని చేయూత ఇవ్వాలని కిషన్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మహమ్మద్ రిజ్వానా ,తెలంగాణ గిరిజన సంఘము జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్, మండల కో ఆర్డినేటర్ లింగాల సాగర్, అంగన్వాడీ ఉపాధ్యాయులు లలిత, యాకమ్మ, విజయ, రమ్య ట్రైబల్



వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు మనోహర్ చౌహాన్ .విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

**- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15,( ని జ ం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనియ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసాయి అని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ తెలిపారు.నిన్న సాయంత్రం ఇరు వర్గాల మధ్య కొద్దీ పాటి అలజడి జరిగినప్పటికి పోలీస్ వారి ఆదేశాల మేరకు బందొబస్తే నడుమ శనివారం శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు ప్రశాంతం గా ముగిసినందుకు అధికారులకు, ప్రజలకు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అభినందనలు తెలిపారు.




## రాష్ట్రస్థాయి మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 15(నిజం న్యూస్ ) శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. పాఠశాల విద్యార్థులు జి.శుభయశ్రీ రాష్ట్రస్థాయిలో నాల్గవ బహుమతి, జి.సహస్ర రాష్ట్ర స్థాయిలో అయిదవ బహుమతి, అజేంద్ర వర్మ జిల్లాస్థాయిలో రెండవ బహుమతి, ఎం.దక్షిత జిల్లా స్థాయిలో రెండవ బహుమతి, ఎస్.కె ఇమ్రాన్ జిల్లా స్థాయిలో రెండవ బహుమతి, జి.సాయి అద్విక్ ధయ్, ఎస్కే.హర్షిన్, వి.సాయి ప్రణీత, కే.స్వేచ్ఛ, బి.ధనుష్, వి.సాత్విక, ఈ.రాజవర్ధన్,




మరియు కే.పూజిత లకు జిల్లా స్థాయిలో కన్సిలేషన్ బహుమతులు అందజేశారని తెలిపారు. హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ కె. ప్రతాపరెడ్డి గారు మరియు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ పింగిలి ప్రశాంత్ రెడ్డి గార్ల చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగిందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ వేములపల్లి సుబ్బారావు గారు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ గారు, ఇంచార్జ్ రాధా, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు పవన్,కృష్ణ,లత,జ్యోతి, హరిఫా, సమత మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## కౌన్ బనేగా క్రోర్పతి ' ఎపిసోడ్ లో విజేత గ నిలిచినా అజ్మీరా ఆద్విన్ హర్ దిన్ లక్పతి

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 15(నిజం న్యూస్ ) ప్రముఖ టెలివిజన్ క్విజ్ షో ' కౌన్ బనేగా క్రోర్పతి ' ఎపిసోడ్ లో అజ్మీరా ఆద్విన్ హర్ దిన్ లక్పతి విజేతగా నిలిచారు. వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం చంద్రయ్య పల్లి గ్రామం బుచ్చినాయక్ తండ కు చెందిన ఆధ్వన్ తన అద్భుతమైన జ్ఞానంతో విజేతగా నిలవడం గర్వంగా ఉంది అని తండా వాసులు పేర్కొన్నారు. ఈ షోలో పాల్గొన్న ఆద్వీన్ ఒక్కో ప్రశ్నకు సమాధానం ఇస్తూ తన తెలివిని ప్రదర్శించారు. ప్రశ్నలు కష్టతరమైనప్పటికి , ధైర్యంగా సమాధానాలు ఇచ్చి విజయం సాధించారు. ఈ అద్భుతమైన విజయంతో ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అజ్మీరా అధ్వీన్ మాట్లాడుతూ, ఈ గేమ్ షోలో పాల్గొనడం గొప్ప అనుభవం. విజయం నా కుటుంబానికి అంకితం చేస్తున్నాను. భవిష్యత్తులో మరింతగా రాణించేందుకు ఇది నాకు గొప్ప ప్రేరణ అని వారు అన్నారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలిపించు కోవాలి

**- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ - సోల్తి సారయ్య గౌడ్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 15(నిజం న్యూస్ )నర్సంపేట పట్టణంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాలు సమిష్టిగా కృషి చేయాలని ఏర్పాటు చేసిన సమావేశానికి వివిధ బీసీ సంఘాల నాయకులతో పాటు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ - సోల్తి సారయ్య గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలలో బీసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలు బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం నర్సంపేట నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి నీలారపు నరేందర్ యాదవ్, నియోజకవర్గ నాయకులు సాంబరాతి మల్లేశం, ఖానాపూర్ మండల అధ్యక్షుడు గంద్రాతి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కందికొండ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి



గాండ్ల శ్రీనివాస్, మారపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండేటి మహేందర్ తన స్నేహితుల సహాయంతో చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం

తొర్రూర్ ఫిబ్రవరి 15 (నిజం చెప్పుతాం) తొర్రూరు(మ).చర్లపల్లెం గ్రామానికి చెందిన ధర్మారపు అల్షవ్( నరేష్) వలస కూలీ పని చేస్తు ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. వీరి కుటుంబం రెక్కాడితే కానీ డొక్కా అడని కటిక పేద కుటుంబం వారిది. వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు .ఈ విషయం తెలుసుకున్న గుండేటి మహేందర్ వాట్సాప్ ద్వారా తన స్నేహితులకి తెలియచేసి.స్నేహితులు సహాయం చేసిన ఇరవై ఎనిమిది వేయిలు రూపాయలు అమౌంట్ చనిపోయిన వారి ఇద్దరి కూతుర్లు పేరు మీద పోస్ట్ ఆఫీసు లో సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. గుండేటి మహేందర్,చంటి, విష్ణు ,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు

**- మాలోత్ సంతోష్ నాయక్ సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు**

- నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 15(నిజం న్యూస్ )శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను కొత్తగూడ లో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథి గ పాల్గొన్న మాలోత్ సంతోష్ నాయక్ సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులుమాట్లాడుతు అఖండ భారతావనికి అన్నం పెట్టిన బంజారా జాతి సంస్కృతి, సాంప్రదాయాల ఆత్మగౌరవ పండుగ అని జాతి శౌర్యాన్ని, ఉన్నతిని, అఖండ భారత సామ్రాజ్యానికి చూపిన వీరుడు సద్గురు సంత్ శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ అని వారు అన్నారు.మహారాజ్ 286 వ జయంతి వేడుకల సందర్భంగా యావత్ బంజారా బిడ్డలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపి ఘనంగా వేడుకలను నిర్వహించారు. లిసేవాలాల్ మహారాజ్ స్ఫూర్తిగా ఉన్నతంగా జీవించడానికి విద్య, ఆవాసం, మనుగడ, ఆర్థిక రాజకీయ, సామాజిక రంగాల్లో అత్యున్నత స్థాయికి చేరడానికి జాతి బిడ్డలు తర్వాతి తరానికి ఆదర్శ%శీ%గా నిలవాలని ఆకాంక్షిస్తూ తండాలన్నీ పాడి పంటలతో విద్య ఉద్యోగాలతో వర్ధిల్లాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో బానోత్ రమేష్ నాయక్ టీచర్ మహబూబాద్ జిల్లా కార్యదర్శి బానోత్ నెహ్రు నాయక్ సేవాలాల్ కమిటీ బానోత్ యాక స్వామి సుమన్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 286వ జయంతి ఉత్సవం

హన్మకొండ టౌన్ రిపోర్టర్ 15.2.25 ( నిజం న్యూస్) మహాభోగ్ భండారో కార్యక్రమం శనివారం ఉదయం హనుమకొండ గిరిజన భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుండి గిరిజన భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. తదుపరి గిరిజన భవన్ జరిగిన కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా పాల్గొని సేవాలాల్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్, కాజీపేట తాసిల్దార్ బావ్ సింగ్, హనుమకొండ తాహసిల్దార్ శ్రీపాల్ రెడ్డి మరియు సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులు, గిరిజన సంఘ నాయకులు, ఇతర అధికారులు, పాల్గోన్నారు.





# మిర్చికి కనీస మద్దతు ధర రూ:25000 ఇవ్వాలి

## -సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 15 నిజం న్యూస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకొని మిర్చి పంట వేసిన రైతులకు మార్కెట్ కి వెళితే నిరాశే మిగులుతూదని మిర్చికి కనీస మద్దతు ధర రూ :25000 లు ఇవ్వాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం కందల రమేష్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యగా అత్యధిక హాజరైన అల్వాల వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ధర దారుణంగా పడిపోతుందని జెండాకి పాటకి 25000 ఉండే ఉండాల్సిన పరిస్థితి నుంచి 12 వేలకు తగ్గించే వ్యాపారులు గిట్టుబాటు ధరలు లేకుండా చేస్తున్నారని వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు జరుగుతున్న నిమ్మకు నీరు ఎత్తినట్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, మిర్చి బోర్డు ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంతో పాటు మార్కెట్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు .ధరలుతగ్గించడం రైతుల నుండి సరుకు వ్యాపారులు దిగుమతి చేసుకున్న తర్వాత వ్యాపారస్తులు రైతులను మార్కెట్ లో ముప్పు తిప్పలు పెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో మిర్చికి కనీస మద్దతు ధర 15 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు ఒకవైపు వ్యవసాయ ఖర్చులు పెరిగాయి మరోవైపు దిక్కుబడులు బాగా తగ్గాయని రైతులు అప్పుల పాలవుతున్న పరిస్థితి ఉందని ఆవేదన ఎకరానికి క్వింటాలు దిగుబడి రావాల్సి ఉండగా కేవలం ఎకరాకు 12 క్వింటాలు తగ్గిందన్నారు .రైతులకు ఎకరాకు పెట్టుబడి 1.5 లక్షల నుంచి రెండు లక్షల వరకు పెట్టారని ,ప్రస్తుతం ఉన్న మార్కెట్ ప్రకారం పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని దీంతో రైతులు ఆందోళన చేస్తున్నారని వివరించారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని కింటాకు 25000 ధర ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్లో ప్రభుత్వ నియంత్రణ పెరగాలి అంతర్జాతీయ మార్కెట్ మిరప మంచి ధర ఉన్నప్పుడు వ్యాపారులకు పోటీగా మార్కెట్ ద్వారా



25000 కింటాకు కొనుగోలు చేసినటువంటి ఎలాంటి నష్టం రాదని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గుణగంటి మోహన్ ,మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న ,కందాల రమేష్,బోడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య ,దంతు మమత తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ పాఠశాలలో ఘనంగా బ్లూ కలర్ డే వేడుకలు




తొర్రూరు ఫిబ్రవరి 15 (నిజం చెప్పుతాం) డివిజన్ కేంద్రంలోని వికాస్ హై స్కూల్ లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకి బ్లూ కలర్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బ్లూ కలర్ డ్రెస్సులు, బ్లూ కలర్ కాస్ట్యూమ్స్, బ్లూ కలర్ లో ఉండే బొమ్మలు, వివిధ రకాల వస్తువులను ప్రదర్శించి బ్లూ కలర్ థీమ్ ని నేర్చుకున్నారు.అలాగే విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, పద్యాలు, పాటలతో పాఠశాల ప్రాంగణం మారుమోగింది. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యతో పాటు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందించే కార్యక్రమాలు వికాస్ పాఠశాలలో నిరంతరం జరుగుతూనే ఉంటాయని, విద్యార్థులకు మనోల్లాసాన్ని, ఆరోగ్యాన్ని, చదువుపై శ్రద్ధని పెంచుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కెవి రెడ్డి,ప్రిన్సిపల్ వేణుమాధవ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగరాజు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు గుంతలు పూడుపించి రహదారి ని బాగు చేసిన ఎస్సై నరేష్



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 15 నిజం చెప్తాతా%శీ% వరంగల్ సంగెం మండలంలోని సంగెం కట్ట పోచమ్మ గుడి దగ్గర గుంతలతో అధ్వానంగా ఉన్న రోడ్డుపై వాహనదారుల ఇబ్బందులను గమనించిన ఎస్సై నరేష్ నాయక్ తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపించారు పోలీసులంటే శాంతి భద్రతలు కాపాడమే కాకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు మరమ్మతులు చేయించిన ఎస్సై నరేష్ పోలీసులు అక్కడున్న గుంతలను పూడ్చడం వల్ల వాహనదారులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కుమార్ సంతోష్ శ్రీనివాస్ డ్రైవర్ రాజశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బయ్యారం మండలం లో ఘనంగా సేవాలాల్ మహారాజ్ 286వ,జయంతి వేడుకలు

## - గోర్ బంజారుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్

బయ్యారం :ఫిబ్రవరి.15.(నిజం చెపుతాం బయ్యారం మండలం, నర్సాతండాలో సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ కు నైవేద్యంతో కూడిన భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తండా ప్రజలకు ఫలారం పంచి, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చరిత్రను పెద్దలు తెలియజేశారు. బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవలాల్ మహారాజ్. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారాలకు హితబోధ చేసిన మహోన్నతమైన వ్యక్తి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. యావత్ భారతదేశం అంతా సంచరిస్తూ ఉప్పు అమ్ముకుంటూ, ఆవులను మేపుకుంటూ దేశమంతా చిన్న భిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ మహారాజ్ ఏకం చేశారు. స్థిర నివాసం ఆవశ్యకతను తెలిపి బంజారా జాతి మూఢనమ్మకాలనుంచి హింస, మద్యపానం, మొదలగు వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని, బంజారాల గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ హితోపదేశం చేశారు. సమాజ శ్రేయస్సు కోసం చూపిన మార్గం ఆదర్శనీయం. సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ లంబాడీలు దేవుడిగా కొలుస్తారు. గిరిజనులకు దశ-దిశ చూపి హైందవ ధర్మం గొప్పతనం, విశిష్టతలను తెలియజేయడానికి సేవాలాల్ మహారాజ్ జన్మించారని, చరిత్రకారులు చెప్తున్నారు. బంజారా జాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. దీంతో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఇతర కులాల వారి కూడా ఆదర్శమూర్తిగా నిలిచారు. 1739 ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా రాంజీ నాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మించారు. జగదాంబ మాతనే తనకు మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారంగా బంజారా సేవలో నిమగ్నమయ్యారు. సేవాలాల్ ప్రజల మూడ విశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి. సేవాలాల్ మహారాజ్ ఆవులను కాస్తూ అడవిలో దొరికే బంక మట్టితో రొట్టెలు చేసి తినేవారు. ఈ విచిత్రమైన ప్రవర్తన తల్లిదండ్రులకు తండాలోని ప్రజలకు ఆశ్చర్యం కలిగించేది. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ హింస పాపమని, మత్తు, ధూమపానం, శాపమని, ఎప్పుడు సత్యమే పలకాలని తన తెల్లటి గుర్రం తులారంపై తిరుగుతూ ప్రబోధించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని, దాహంతో ఉన్నవారికి మంచినీళ్లు తాగించాలని, దారి తప్పిపోయి ఆగమవుతున్న వారికి మంచి మార్గం చూపాలని సహాయం కోరిన వారికి అండగా ఉండాలని, ఏడుస్తూ కూర్చుంటే ఉన్నతులు కాలేరని ఎన్నో జీవిత సత్యాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అంగోతు బిందు, అంగోతు శ్రీకాంత్ నాయక్, ఆజ్మీర్ రూప్ల,



రంగన్న నాయక్,తండా పెద్దలు భూక్యా లక్ష్మ నాయక్, మాజీ సర్పంచ్ గుగులోత్ రాజు నాయక్, భూక్య కృష్ణ నాయక్, భుక్య భీమా, గూగులోత్ రత్తు,భూక్యా సక్రు, బానోత్ వెంకట్ రామ్, గుగులౌత్ సేవాలాల్, భూక్యా రాంజీ, గూగులోత్ సైదుల్ , గుగులౌత్ జవహర్ లాల్, గుగులోత్ హరి, కొర్ర మంగిలాల్, బానోత్ సర్దార్, ప్రసాద్, మాలోత్ బావ సింగ్, శంకర్,తండా యూత్ మాంగునాథ్, సాయికుమార్, మధు, మంగీలాల్, గాంధీ, పవన్, గణేష్, అందరూ పాల్గొని ఎంతో ఘనంగా జయంతి జరుపుకున్నారు.

## నూతన బిజెపి జిల్లా అధ్యక్షుడికి మండల బిజెపి పార్టీ నాయకుల అభినందనలు



బయ్యారం:ఫిబ్రవరి. 15.(నిజం చెపుతాం )మహబూబాబాద్ జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన వల్లభు వెంకటేశ్వర్లు ను శనివారం బయ్యారం మండల జిల్లా నాయకులు, బిజెపి జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి రవి రాథోడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో .కలిసి వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మహిళా ఉపాధ్యక్షురాలు ఉపేంద్ర, మాజీ ప్రధాన కార్యదర్శి బిజ్జా కనకయ్య, మెరుగు ఐలయ్య, రామ్ దాస్, మండల మాజి టౌన్ అధ్యక్షుడు వున్నం రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తుల ఆందోళన

## -సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

బయ్యారం:ఫిబ్రవరి. 15.(నిజం చెపుతాం)మండలంలో రోడ్డు అభివృద్ధి పనులకు గాను ప్రభుత్వం నిధులు మంజూరు చేసి రోడ్డు పనులు మొదలుపెట్టి ఐదు నెలలు కావస్తున్న రోడ్డు పనులు అసంపూర్తిగా వదిలేయడంతో రోడ్డుపై కంకర వేసి ఉండడంతో అటువైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు శనివారం వెంకటరాంపురం గ్రామంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చౌక్లా తండ నుండి బయ్యారం మండలం కేంద్రం వరకు బిటి రోడ్డు పనులు పాత బిటిని తొలగించి కంకర పరచడంతో అటువైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నట్లు తెలిపారు .వెంటనే రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల సబ్ డివిజనల్ కమిటీ సభ్యుడు రామచంద్ర మురళి దొడ్డి తిరుమలేష్ .బొల్లం సోమక్క. కొండ సాయమ్మ . దిడ్డిలింగయ్య. వల్లాల బిక్షం సింధు శోభన్. పోతుల శ్రీహరి. అత్తునూరి లక్ష్మి .తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల పవిత్రతను కాపాడాలి

### - బిజెపి మీడియా కన్వీనర్ ఘంటా



మచిలీపట్నం,ఫిబ్రవరి15,కృష్ణా జిల్లా బ్యూరో రాష్ట్రం లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని ప్రముఖ దేవాలయాల పవిత్రతను కాపాడేందుకు దేవాదాయ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతాపార్టీ మీడియా కన్వీనర్ ఘంటా సతీష్ కుమార్ నాయుడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.దేవాలయాలు ప్రస్తుతం వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయని విమర్శించారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో దేవాలయాలు అధికారులు విఫల మవుతున్నారని ఆరోపించారు.భక్తులు ఎంతో పవిత్రంగా భావించి దేవాలయాలకు తరలి వస్తుంటారని,కానీ వారికి అడుగడుగునా సమస్యలు తలెత్తుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.పూజా సామగ్రి ని అధిక ధరలకు అమ్ముతున్నా పట్టించుకోవటం లేదని,తిను బండారాలు సైతం అధిక ధరలకు అమ్ముతున్నారని మండిపడ్డారు.చెప్పులు ,సెల్ ఫోన్లు ,చెప్పులు దాచాలన్న సమస్యగానే ఉంటోందని అన్నారు.సిబ్బంది సైతం భక్తులతో దురుసుగా ప్రవర్తించిన సంఘటనలు కోకొల్లులని చెప్పారు.సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయటానికి భక్తులకు ఫిర్యాదుల బాక్సులు కూడా కనిపించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.భక్తులు దూరప్రాంతాల నుండి దర్శనార్థం దేవాలయాలకు వస్తుంటారని ,కానీ అక్కడ భక్తులకు సరైన వసతులు కల్పించడం లో దేవాదాయ శాఖ అధికారులు పూర్తిగా విఫల మవుతున్నారని ధ్వజమెత్తారు. అడుగడుగునా అవినీతి తాండ విస్తోందని,కొందరు సిబ్బంది కారణంగా దేవాలయాల పవిత్రత దెబ్బ తింటోందనీ, అదికారుల పర్యవేక్షణ కొరవడిందని అసంతృప్తి వ్యక్తం చేశారు.దేవాలయాల ఆదాయాలపై మాత్రమే శ్రద్ధ పెట్టకుండా,భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు.

# దొంగ నోట్ల ముఠాను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నిజం న్యూస్ బిక్కవోలు ఫిబ్రవరి 15తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం: బిక్కవోలు గ్రామంలోని మెకానిక్ ఇచ్చిన సమాచారంతో విచారణ చేపట్టి దొంగ నోట్లు ముద్రించి,చలామణి చేస్తున్న ముఠాను పోలీసులుఅదుపులోకి తీసుకున్నారు మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ డి. నరసింహ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం1-2-25 న ఫిర్యాదు వద్దకు ముద్దాయి ఏ1హరిబాబు తను వ్యాను పాడైందని రిపేరు చేయాలని చెప్పగా ఫిర్యాదు తన స్నేహితుడు మెకానిక్ అయిన ఆకుల పవన్ కలిసి ఏ1 హరిబాబు వ్యానును మెకానిక్ గ్యారేజ్ వద్దకు తీసుకువచ్చి చెక్ చేసి రిపేర్ నిమిత్తం పదివేల రూపాయలు అవుతుందని చెప్పగా ఫిర్యాదునికి ముద్దాయి ఏ1 నాలుగు నకిలీ 500 నోట్లు అనగా 2000 రూపాయలు అడ్వాన్సా ఇచ్చి మిగిలిన రిపేరుఅనంతరం ఇస్తామని చెప్పినట్లు మరుసటి రోజు 3-2-25న వ్యాన్ రిపేరు నిమిత్తం సామానుకొనుటకు ముద్దాయి ఇచ్చిన 500 నోట్లు ఫిర్యాది తీసి చూడగా అవి దొంగ నోట్లు గా ఉన్నాయని అనుమానం వచ్చి బిక్కవోలు పోలీస్ స్టేషన్కు వచ్చి కంప్లైంట్ ఇవ్వగా ఎస్సైవి రవిచంద్ర కుమార్ కేసు కట్టారు. జిల్లా ఎస్పీ డి నరసింహన్ నిరంతర పర్యవేక్షణలో ఈస్ట్ జోన్ డిఎస్పి విద్య ఆధ్వర్యంలో అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమంత్,బిక్కవోలు ఎస్సై, అనపర్తి ఎస్సై,రంగంపేట ఎస్సై మరియు సిబ్బంది బంధాలుగా ఏర్పడి ముద్దాయి యొక్క సమాచారం తెలుసుకోవడం జరిగిందని దర్యాప్తులో భాగంగా 7-2-25 అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ముద్దాయిలు ఏ వన్ టూ ఏ ఫోర్ అదుపులోకి తీసుకుని 3 లక్షల 78వేల రూపాయలువిలువ గల 756 నకిలీ 500 నోట్లోనే స్వాధీన పరుచుకునే వాళ్ళని రిమాండ్ పంపడం జరిగిందని తర్వాత రాబడిన సమాచారం ప్రకారం14-2-25 తేదీ సాయంత్రం4:17 నిమిషాలకు అసలు ముద్దాయిన ఏ5 కర్రి మణి కుమార్ ను గుంటూరు తన నివాసం వద్ద పట్టుకుని తన వద్దనుండి1,02,80,000 రూపాయలు విలువగల39,700 నకిలీ 500,200,100 నోట్లను మరియు కంప్యూటర్, సిపియు, లామినేటర్,పెన్ డ్రైవ్, స్కానర్స్ మరియు ఎ బి ఐ పేపర్ షీలను స్వాధీనం చేసుకునే రిమాండ్కు పంపడం జరిగిందని మొత్తం ఐదుగురు ముద్దాయిల నుండి 1,06,58,000 రూపాయల దొంగ నోట్లను 9650 అసలు నోట్లను మరియు ఇతర సామగ్రిని స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు ఈ కేసును అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేసి త్వరితగతిన చేదించిన అనపర్తి



సర్కిల్ ఇన్స్పెక్టర్ వి ఎల్ వి కె సుమంత్, బిక్కవోలు ఎస్సై వి రవిచంద్ర కుమార్, అనపర్తి ఎస్సై వి శ్రీను, రంగంపేట ఎస్సైటి కృష్ణ సాయి, మరియు సిబ్బంది అయినా ఏ వి సత్యప్రసాద్,పి రఘు కానిస్టేబుల్ లు అయినా వీరబాబు,తిరుమల యాదవ్,త్రిమూర్తులు, శివ,రవికుమార్,వరప్రసాదులను జిల్లా ఎస్పీ అభినందించారు

# జిల్లా పోలీసు కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 15:-స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము - ఈరోజు ఉదయం నుండి కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ఆధ్వర్యంలో జరిగినది.జిల్లా పోలీస్ కార్యాలయం వెనుక ఉన్న ఆవరణను శుభ్రపరచి మొక్కలు నాటినారు.కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లు, ఆఫీసులు శుభ్రపరచి, మొక్కలు నాటినారు.కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పరిపాలన ఏంజెవి భాస్కరరావు, అదనపు ఎస్పి ఏ.ఆర్ శ్రీనివాస రావు, కాకినాడ ఎస్డీపివో, ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, ట్రైనీ ఏఎస్పీ సుస్మిత, డిఎస్పీ ఏఆర్ శ్రీహరి, 2 టౌన్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ వెంకటేశ్వరరావు, నరసింహమూర్తి , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేశ్ పాల్గొన్నారు.




# సువర్చలా సమేత ప్రపతాంజనేయ స్వామి ఆలయ పనులు మొదలుపెట్టిన బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల పట్టణం లోని శ్రీ సువర్చలా సమేత ప్రపత్యాంజనేయ స్వామి వారి ఆలయ జీర్ణోద్ధరణ పనులలో భాగంగా గర్భాలయం నిర్మాణమునకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా విజయవాడ దుర్గ గుడి శివాలయం, వెంకటపాలెం వెంకటేశ్వర స్వామి ఆలయం, అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయం మరియు ఇతర ప్రముఖ దేవాలయాలు నిర్మాణం చేసిన నటరాజన్ గణేశన్ గారికి వర్క్ అగ్రిమెంట్ మరియు అడ్వాన్స్ %=ం%.12,00116/- ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో కావూరి శ్రీనివాసరెడ్డి,కమిటీ సభ్యులు, అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# అనపర్తిలో ఎమ్మెల్సీ ఓట్లను పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అభ్యర్థించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి..



అనపర్తి నిజం చెప్తా న్యూస్ ఫిబ్రవరి 15 తూర్పుగోదావరి జిల్లా.. ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అనపర్తి యూనిట్ కార్యాలయంలో పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లను కలసి ఓట్లను అభ్యర్థి%శీ%చిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి. అనపర్తిలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అనపర్తి యూనిట్ కార్యాలయంలో సమావేశం సందర్బంగా పట్టుభద్రుల ఓటర్స్ ని కలిసి కూటమి ప్రభుత్వం గత 7 నెలలుగా చేసిన అభివృద్ధిని, రాబోయే రోజులలో చేయబోయే అభివృద్ధిని వివరిస్తూ ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్బంగా ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖర%శీ% గారికి మొదటి ("1") ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవాల్సినదిగా పట్టుభద్రుల ఓటర్లను కోరిన అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు చింతల రామకృష్ణ ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం %చీణూ% నాయకులు, అనపర్తి మండల %చీణూ% నాయకులు, అనపర్తి టౌన్ %చీణూ% నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాల పోరాట ఫలితంగా వీధి సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులకు నష్టపరిహారం అందజేత



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 15: - ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ చేతిలో హత్యకు గురైన దళిత యువకుడు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం కేసులో ప్రభుత్వం సుబ్రమణ్యం తల్లి వీధి నూకరత్నకు చట్టంలో భాగంగా నెలకు 5000 రూపాయలు పెన్షన్ మంజూరు అయింది. 2022 నుంచి 12 ఫిబ్రవరి 2025 వరకు పెన్షన్ ఆగిపోయింది. చార్జి సీటు పెట్టిన తర్వాత ఇవ్వవలసిన సొమ్ముకు అప్పుడే ప్రొసిడింగ్స్ ఇచ్చినప్పటికీ సొమ్ము మాత్రం ఇవ్వలేదు. నాటి నుంచి చేస్తున్న పోరాట ఫలితంగా పెన్షన్ ఛార్జ్ షీట్ సొమ్ము చెల్లించారు. ఇంకా ఇవ్వవలసిన భూమి,కట్టవలసిన ఇల్లు, అతని సోదరుడికి ఇస్తానన్న ఉద్యోగం నేటికీ ఇవ్వలేదు ఇవి అందే వరకు కూడా పోరాటం చేస్తామని, ఆ కుటుంబానికి అండగా ఉంటామని రిపబ్లికన్ పార్టీ ఆఫ్( ఇండియా) అంబేద్కర్ రాష్ట్ర అధ్యక్షులు మరియు జాతీయ కార్యదర్శి డాక్టర్ పిట్టా వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ పోరాటంలో కలిసి వచ్చిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిక్కవోలు,పెదపూడి మండలాల బిజెపి కమిటీ కార్యవర్గ సభ్యుల నియామకం

**- సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి, జిల్లా అధ్యక్షులు నాగేంద్ర**



నిజం న్యూస్ బిక్కవోలు మండల ప్రతినిధి ఫిబ్రవరి 15 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామంలో బిక్కవోలు,పెదపూడి మండలాల బిజెపి కమిటీ కార్యవర్గ సభ్యులను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కినాగేంద్ర, అనపర్తి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ శివరామకృష్ణరాజులు ప్రకటించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని పార్టీ చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమంలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేశారు అనంతరం బిక్కవోలు మండల బిజెపి అధ్యక్షులు గుడిమెట్ల దుర్గారెడ్డి, పెదపూడి మండల బిజెపి అధ్యక్షులు ముమ్మిడి శివ లను ,బిక్కవోలు, పెదపూడి మండలాల బిజెపి ఉపాధ్యక్షులను మరియు కార్యవర్గ సభ్యులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిక్కవోలు, పెదపూడి మండలాల బిజెపి నాయకులు, కార్యకర్తలు, అనపర్తి నియోజకవర్గం %చీణూ% నాయకులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతో శుభ్రమైన జిల్లాగా తయారు చేద్దాం

**- మనఊరు, మన ఇల్లు, మనవీధిని శుభ్రంగా ఉంచుకోవాలనే సంకల్పం ప్రతివారిలో ఉండాలి**

**- ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందచేయాలి**

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

ఆదోని ఫిబ్రవరి 15 నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ ) అందరిభాగస్వామ్యంతో మన జిల్లాను శుభ్రమైన జిల్లాగా తయారు చేసుకుందాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..

శనివారం గోనెగండ్ల మండల కేంద్రంలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు..ఇందులో భాగంగా తొలుత గోనెగండ్ల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు నిర్వహించిన "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" ర్యాలీ ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, ర్యాలీ లో పాల్గొన్నారు....అనంతరం లక్ష్మీపేట ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో అధికారులతో కలిసి చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.. ప్రతినెల ఒక్కొక్క థీమ్ తో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. తడిచెత్త, పొడిచెత్త లను వేరు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. చెత్తను బయట పడేయకుండా ప్రతి ఇంట్లో తడి,పొడి చెత్తలను వేరు చేసి సంబంధిత చెత్తకుండి లలో వేసిపారిశుధ్య కార్మికులు ఇంటింటికి వచ్చినపుడు అందజేయాలని కలెక్టర్ ప్రజలను కోరారు. తడి, పొడి చెత్తలను వేరు చేస్తేనే ప్రాసెసింగ్ చేయవచ్చాన్నారు. సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో కంపోస్టు, వర్మీ కంపోస్ట్ ఎరువులను తయారు చేసి వాటిని అమ్మి సంపదసృష్టిస్తారన్నారు.. ఈ విధంగా చేయడం ద్వారా మన ద్వారా ఏర్పడిన చెత్తను మనమే సంపద లాగా సృష్టించడం జరుగుతోందన్నారు..అదే విధంగా వీధులను కూడా శుభ్రంగా ఉంచేలా పంచాయతీ బాధ్యత తీసుకోవాలని, గ్రామస్థులందరూ పరస్పర సహకారంతో తమ గ్రామాలను శుభ్రంగా ఉంచుకునేందుకు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.మన ఊరు, మన ఇల్లు, మన వీధిని శుభ్రంగా ఉంచుకోవాలనే సంకల్పం ప్రజలలో ఉండాలన్నారు.. శుభ్రంగా లేకపోతే వైరస్, బ్యాక్టీరియా ల ద్వారాఅంటువ్యాధులు సోకే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.. గ్రామ పంచాయతీలో ఆయా వీధుల్లో నివసించే ప్రజలు ఒక చిన్న గ్రూప్ గా ఏర్పడి తమ వీధిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు..ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్రమంతటా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు ... గ్రామమును శు




భ్రంగా ఉంచుకోవడానికి ఈ గ్రామ సర్పంచ్ చాలా బాగా పని చేశారని కలెక్టర్ సర్పంచ్ ను అభినందించారు.. గోనెగండ్ల లో పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన ఉందని, మండల కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచి అవార్డులు పొందాలని కలెక్టర్ ప్రోత్సహించారు..అనంతరం క్లాప్ మిత్రా లను కలెక్టర్ శాలువ తో సత్కరించారు.. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జడ్పీ సీఈఓ నాసరారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డిపిఓ భాస్కర్, సర్పంచ్ హైమవతి తదితరులు పాల్గొన్నారు..

# కలెక్టర్ కార్యాలయంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ్ దివాన్ కార్యక్రమం..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 15 :-జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా అధికారులు పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అన్నారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ లో డీఆర్వో జె.వెంకటరావు.. కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కలెక్టర్ కార్యాలయంలో వివిధ విభాగాలు, పౌరసరఫరాలు, వికాస కార్యాలయాల్లో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం కింద శుభ్రం చేశారు. కార్యాలయాల్లో పెరుగుపోయిన చెత్తను తొలగించారు. కంప్యూటర్లు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డీఆర్వో.. సిబ్బంది అందరూ చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు ప్రకృతి వనరులను భవిష్యత్ తరాలకు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా అంతటా స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడో శనివారం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కింద



ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, రహదారులు, ప్రధాన కూడళ్ళు, మురికి కాలువలు, తాగునీరు వందల దగ్గర పెరిగిపోయిన చెత్త, ఇతర పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ప్రభుత్వ అధికారులు నిత్యం కార్యకలాపాలు నిర్వహించే తమ కార్యాలయాలు, ఆవరణంలోని ఖాళీ ప్రదేశాలను



ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. దీని ద్వారా కార్యాలయాల్లోకి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వికాస పీడీ కె లచ్చారావు, కలెక్టరేట్ ఏవో, రామ్మోహన్ రావు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, పౌరసరఫరాలు, వికాస సిబ్బంది పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు తో రాజశేఖర్ ను గెలిపిద్దాం..

**- ఇంద్రపాలెం ఇంటింటి ప్రచారం చేపట్టిన కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 15 : కాకినాడ రూరల్: పట్టభద్రులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని.. కూటమి తరపున బరిలో నిలచిన రాజశేఖరానికి తొలి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి అనంత లక్ష్మి కోరారు. కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి తమ శ్రేణులతో కలిసి కాకినాడ రూరల్ నియోజక వర్గం ఇంద్రపాలెం గ్రామంలో అగ్రహారం, స్కూలు సెంటర్, జెడ్ బ్రిడ్జి, పోస్ట్ ఆఫీస్ వీధి, గొల్ల పేట, పిల్ల కాలువ రోడ్, ముసలమ్మ తల్లి గుడి, మెరక వీధి, అర్జున్ నగర్, తారక రామ నగర్, డ్రైవర్స్ కాలని, నేరేలమ్మ కాలని లో ఉన్న పట్టభద్రుల ఇండ్లకు, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలకు వెళ్లి కరపత్రాలు పంచుతూ మొదటి ప్రాధాన్యత ఓటు రాజశేఖర్ వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు



కల్పించడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని, ప్రఖ్యాత కంపెనీలలో ఉద్యోగం కల్పించడం తో పాటు వర్క్ ఫ్రమ్ హెూమ్ విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పట్టభద్రుల సమస్యలను, యువత ఆశలను శాసనమండలిలో వినిపించాలంటే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని



అన్నారు.రాజశేఖర్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఇది సాధారణ ఎన్నికల కన్నా కొంచెం భిన్నంగా ఉంటాయని, ప్రతి గ్రామంలో పట్టభద్రులను గుర్తించి పోలింగ్ రోజున వారితో ఓటు చేయించాల్సిన బాధ్యత మన అందరికీ ఉందని అన్నారు. ఈ ప్రచారంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్

కాకినాడ, ఫిబ్రవరి 15 (నిజం ప్రతినిధి):2024-25 ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ పురుషులు, మహిళల టోర్నమెంట్ శనివారం కాకినాడ లోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మేన ఇతర అధికారుల హాజరై ప్రారంభించారు. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ కల్చరల్ అండ్ స్పోర్ట్స్ బోర్డ్ ఆద్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుండి 28వ తేదీ వరకూ నిర్వహిస్తున్న జాతీయ స్తాయి క్రీడా పోటీలకు రాష్ట్ర, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలు ఆతిధ్యం ఇస్తుండగా, కాకినాడ జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలను అందిస్తోంది. ఈ వేడకలకు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, అర్జున, ఖేల్ రత్న అవార్డు గ్రహీతలు అతిధులుగా హాజరు కానున్నారు. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, రీజనల్ స్పోర్ట్ బోర్డుల నుండి పురుష, మహిళల టీములు ఈ పోటీలలో పాల్గొన్నాయి. సుమారు 1000 మంది క్రీడాకారులు, 100 మంది కోచ్ లు, మేనేజర్లు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఆతిధ్యం ఇస్తున్న మన రాష్ట్రం నుండి కూడా పురుషులు, మహిళల జట్లు ఈ పోటీలో పాల్గొంటున్నాయి. వీరందరికీ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీలు రైలు, బస్ స్టేషన్లు, విమానాశ్రయాల వద్దే స్వాగతం పలికి ప్రత్యేక బస్సులలో వారికి కాకినాడ నగరంలోని వివిధ హెూటళ్లు, అతిధి గృహాల్లో ఏర్పాటు చేసిన బస ఏర్పాటు చేసారు. కాకినాడలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ జాతీయ స్టాయి టోర్నమెంట్ నిర్వహణ సమాచారంతో కాకినాడ






నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు పోస్టర్లు ఏర్పాటు చేయడంతో బాటు, ప్రసార మాద్యమాల ద్వారా ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించారు. కాకినాడ డిఎస్ఏ మైదానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్ ఏర్పాటు చేయడంతో పాటు, తరచుగా జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్ నిర్వహించడం వల్ల ఈ క్రీడకు స్థానికంగా మరింత ప్రాచుర్యం పెరిగి, మరింత ఎక్కవ మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తయారైయ్యేందుకు దోహదం చేయనుంది. ఈ టోర్నమెంటును అపూర్వ రీతిలో నిర్వహించేందుకు జిల్లా



కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా గడచిన వారం రోజులుగా ఏర్పాట్లను నిత్యం స్వయంగా పర్యవేక్షిస్తూ, అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులతో 14 అంశాల వారి ఏర్పాటు చేసిన కమిటీలు యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసాయి. ఈ నెల 15 నుండి 28 వరకూ రెండు వారాల పాటు జరిగే ఈ టోర్నమెంట్ గెలుపు కోసం హెూరాహెూరీ పోరాటాలు, అత్యుత్తమ నైపుణ్య ప్రదర్శనలతో క్రీడా ఉద్విగ్నతను రేకెత్తించి క్రీడాకారులను, హాకీ ప్రియులను అమితంగా అలరించనుంది.

# చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందిస్తాం



బోనకల్, ఫిబ్రవరి 15. నిజం చెపుతాం: బోనకల్ వ0ండల%శీ%లోని ఆళ్ళపాడు గ్రామంలో ఖమ్మం జిల్లా వ్యవసాన అధికారి, ధనసరి పుల్లయ్య మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర.తో కలిసి ఆళ్ళపాడు గ్రామంలోని నీటి ఎద్దడికి గురి అవుతున్న మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఆళ్లపాడు గ్రామంలోని మొక్కజొన్న రైతు లలో ప్రస్తుత పరిస్థితులను అడగి తెలుసు కున్నారు. రైతులు మాట్లాడుతు ప్రస్తుతం ఆలస్యంగా. వేసిన మొక్క జొన్న పంటకు త్వరలో నీరు విడుదల చేసినట్లు అయితే సమస్య ఏమి లేదని తెలిపారు. వారబంధి పద్ధతిలో నీటిని విడుదల చేస్తూ ఒకటి లేదా రెండు రోజులు అదనంగా నీరు ఇస్తే బాగుంటుందని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాబోవు 3 లేదా 4 రోజుల్లో నటిని విడుదల చేస్తారని విషమాన్ని పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తాము అని తెలియపరిచారు,ఒకవేల మొక్కజొన్న పంట వడబడినట్లు అనిపిస్తే పంట , రెండు శాతం యురియ ద్రావణాన్ని పిచికారి చేసుకోమని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి రైతులకు యురియ ఎక్కువగా వినియోగించ వద్దని, అవసరం మేరకు మాత్రమే సిఫారసు చేసిన మోతాదులో వినియోగం చేయాలనిరైతులకు సూచించారు. మన భూములలో అధిక భారస్యరం నిల్వలు ఉన్నాయని, అధిక ఎరువులు వేయు రాదని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పీ.వినయ్ కుమార్, ఏ ఈ ఓ రజిత, రైతులు పాల్గొన్నారు

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**-సేవాలాల్ జీవిత చరిత్రను స్పూర్తిగా తీసుకోవాలి: ఎమ్మార్వో పున్నం చందర్**
**- సేవాలాల్ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి: బీపీ నాయక్**

బోనకల్: ఫిబ్రవరి 15. నిజం చెపుతా%శీ%:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా జరపాలన్న పిలుపుతో స్థానిక మండల రెవెన్యూ అధికారి అనిశెట్టి పున్నం చందర్ ఆధ్వర్యంలో రైతు వేదిక ప్రాంగణంలో జయంతి ఉత్సవాలతోపాటు, భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రూరావత్ రమాదేవి, ఆర్ ఐ గుగులోతు లక్ష్మణ్, ఎంఈఓ దామల పుల్లయ్య, బంజారా నాయకులు బీపీ నాయక్, పంతు, బానోతు కొండ, గుగులోత్ రామకృష్ణ, కస్తూరిబా ప్రిన్సిపాల్ సక్కుబాయి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో, ఎంపీడీవో తదితర అధికారులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ మహోన్నత వ్యక్తి అని వారి జీవితాన్ని






ప్రేరణగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బీపీ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి నీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడానికి హర్షం వ్యక్తం చేస్తూ, గిరిజన నాయకులతో కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. బంజారాలకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బంజారా వేషధారణను తెలంగాణ సాంస్కృతిక ఆస్తిగా పరిగణించి ప్రభుత్వమే అందరికీ అందుబాటులో ఉండే విధంగా వస్త్రాలను తయారు చేసి అందించాలని, సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో తీసుకురావాలని, సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలను జయంతి సందర్భంగా అందరికీ అందించాలనే ప్రధాన ఆకాంక్షలను ప్రభుత్వం ముందు ఉంచారు. పార్టీలకతీతంగా బంజారా నాయకులందరూ బంజారాల ఐక్యతకు, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలను కాపాడడం కోసం ఏకమవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేణు, రమేష్ నాయక్, సైదా, జరపలా శివకృష్ణ,భూక్య కృష్ణ, రుప్లా నాయక్, నాగేశ్వరరావు, గోపి నాయక్, శ్రీను, జై సేవాలాల్ యూత్ సభ్యులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ.. సమస్యలు పట్టించుకునే నాధుడే కరువు

**- బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు.కో కన్వీనర్ ఐనవోలు పవన్..**



చర్ల ఫిబ్రవరి 14( నిజం న్యూస్)భద్రాచలం నియోజకవర్గం ప్రజలు సరైన రవాణా మార్గం లేక అష్టకష్టాలు పడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటాపురం వెళ్ళే ప్రధాన రహదారి అధ్వానంగా తయారయ్యిందని. ఏకన్నగూడెం వద్ద బ్రిడ్జి కృంగి పోయి రెండు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం. అధికారులు పట్టించుకోవడంలేదన్నారు తూరుబాక వద్ద కల్వర్టు కుంగిపోయి 6నెలలు అవుతున్న పక్కనుంచి రహదారి ఇచ్చి చేతులు దులుపుకున్నారు తప్ప శాశ్వత పరిష్కారం మాత్రం చూప లేదు అన్నారు వర్షా కాలం వస్తే ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో గుర్తు చేసుకోవాలని. రహదారి సౌకర్యం లేక నాన ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు ఇసుక లారీలు అధిక వేగంగా వెళ్ళడం వలన ప్రతీ రోజు యాక్సిడెంట్ లు జరుగు ఉన్నాయని ఒక వారంలో రోడ్డు ప్రమాదంలో ఏ డుగురు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు తాలిపేరు బ్రిడ్జిపై వాహన దారులు నానా కష్టాలు పడుతున్నారని అనేక సార్లు ఆర్ అండ్ బీ.వారికి చెప్పడం జరిగింది తూతూ మంత్రం చర్యలు తీసుకోవడం జరుగుతుంది కాని శాశ్వత పరిష్కారం చేయడం లేదని.ప్రజాప్రతినిధులకు ఇసుక ర్యాంపులపై ఉన్న ప్రేమ ప్రజానికనిపై కానీ అభివృద్ధి పై లేదని అన్నారు. నియోజకవర్గంకి సంబంధించి జిల్లాలో 4 మంత్రులు వున్న కానీ ప్రజా సమస్యలను కనీసం పట్టించుకోవడం లేదని ఇకపై. ఇదే ధోరణి కొనసాగితే బిఆర్ఎస్ పార్టీ తరుపున పోరాటాలు . చేస్తామని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గం పై దృష్టి పెట్టాలని కోరారు

# గోపాలమిత్ర పశు వైద్య శిబిరం విజయవంతం

కల్లూరు ఫిబ్రవరి 15 ( నిజం న్యూస్) కల్లూరు మండలంలోని ఎర్ర బంజర గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన గోపాలమిత్ర ఉచిత పశువైద్య శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి డా. కె. మమత ప్రారంభించారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులకు సంబంధించి 38 పశువులకు చికిత్స, 42 దూడలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డా. మమత మాట్లాడుతూ చలిగా ఉండటం వలన గేదెలు అస్తమానం చిరు మూత్రం పోయడం, అరవటం బెదురుగా చూడటం, చేస్తుంటాయి. గేదెలలో పాల దిగుబడి కొంచెం తగ్గడం జరుగుతుంది, ఎక్కువగా పశువులు ఎదకు వచ్చినప్పుడు అరవడం, బెదురుగా చూడడం, చిరు మూత్రం పోయడం, పలుచని తీగలు వేయడం గుర్తించి దగ్గరలోని పశువైద్యశాలలో గాని గోపాల మిత్రులచే గాని కుత్రిమగర్భధారణ చేయించాలని తద్వారా మేలుజాతి పశు సంతతిని పొందవచ్చునని రైతులకు సూచించారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ ఎక్కువగా ఉన్నందున చికెన్ మరియు చాపలు తినేవారు రోజు ఉడికించే దానికంటే ఎక్కువగా ఉడికించి తినాలి అని కల్లూరు మండల ప్రజలకు మండల పశు వైద్యాధికారి డాక్టర్ కే మమతా సూచించారు..ఈ కార్యక్రమంలోని గోపాలమిత్ర సూపర్వైజర్ తుమ్మల వెంకటేశ్వర్లు, గోపాలమిత్రులు బొడ్డు వెంకటేశ్వర్లు, ఖమ్మం పాటి అప్పారావు, కృష్ణ ప్రసాద్ ,పి వెంకటేశ్వర్లు, రవికుమార్, శివకృష్ణ, రమేష్ హనుమంతరావు, మరియు గ్రామంలో ఉన్న రైతులు పాల్గొన్నారు



# అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం...

**- మీకోసం మేమున్నాను కమిటీ..**

చర్ల ఫిబ్రవరి 14 (నిజం న్యూస్) మండలంలోని గుంజుపల్లి గ్రామానికి చెందిన ఇర్పా ముత్తయ్య బుల్లెమ్మలకు చెందిన పూరిల్లు గత నెల 27వ తేదీన విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా కాలి నిరుపేద కుటుంబం సర్వం కోల్పోయింది ఆ కుటుంబానికి మీకోసం మేమున్నా కమిటీ ఆధ్వర్యంలో ఫండ్ రైజింగ్ సేకరించి శనివారం రూ 6వేల నగదు. రూ7 వేల విలువైన నిత్యవసర వస్తువులు వంట సామాగ్రి కుంజా శ్రీనివాసరావు ఇర్ప అనసూర్య( టీచర్) చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా మీకోసం మేమున్నాం కమిటీ కన్వీనర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ. యాక్సిడెంట్ కారణంగా కాలు విరిగి కష్టాల్లో ఉన్న ఆ నిరుపేద కుటుంబానికి ముందుకు వచ్చి ఆసరాగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు కష్టాల్లో ఉన్న పేదలకు సహకారం అందించేందుకు



ముందుకు వస్తే ఎంతటి సమస్యనైనా సాధించవచ్చునని ఇదేవిధంగా సహకారం అందిస్తూ సంస్థను ముందుకు తీసుకుపోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్



కొంగూరి నరసింహారావు. సీనియర్ పాత్రికేయులు దొడ్డ ప్రభుదాసు. బూహ్యా వరపు ప్రతాప్. కొమర వరపు రవి. ఇర్ప ఉమ. ఇర్ప శ్రావణి. ఇర్ప అంజి బాబు గ్రామస్తులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబాలకు అండగా దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్..



– పేద కుటుంబాలకు ఆర్థిక అందించిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ సభ్యులు

భద్రాచలం ఫిబ్రవరి 15 ( నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నిరుపేద కుటుంబాలకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ అండగా నిలుస్తుంది.ఆర్థికంగా వెనకబడ్డ పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు మందులు తోపాటు వస్త్రాలను అందించిన కమిటీ సభ్యులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. అనేక రకాల సేవా కార్యక్రమాలతో ముందుంటున్న దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు శనివారం పట్టణంలోని ఏఎంసి కాలనీలో 6 నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహకారాన్ని అందించారు ఈ సందర్భంగా దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ పౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ మా సంస్థ జాతీయ అధ్యక్షులు అయిన బివి రాజు ఉపాధ్యక్షురాలు అయినా కళ్యాణిల ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు యువతలకు జరిగే అన్యాయాలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడమే కాకుండా సంక్రాంతి దసరా ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక క్రీడా పోటీలను నిర్వహిస్తూ విజేతలకు బహుమతులు అందిస్తున్నామని గుర్తు చేశారు. అంతేకాకుండా ఆర్థికంగా వెనుకబడ్డ పేద కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించాలని లక్ష్యంతో పట్టణంలో ఏఎంసి కాలనీలో ఆరు కుటుంబాలకు నిత్యవసర వస్తువులతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మందులను సైతం అందించామని తెలిపారు. భవిష్యత్తులో తోటి సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు దిశా ముందుంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ పౌండేషన్ జిల్లా కమిటీ సభ్యులు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజు 286వ జయంతి వేడుకలు...

**- శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలలో పాల్గొన్న భద్రాచలం ఆర్ డి ఓ దామోదర్ రావు.**

భద్రాచలం ఫిబ్రవరి 15( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంఎందరో మహనీయులు పుట్టిన గడ్డ మన భారతదేశం అని దాంట్లో కారణ జనుముడు, బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అడుగుజాడ లో నడిచి ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు.శనివారం భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భద్రాచలం ఆధ్వర్యంలో భోగ బండారో కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి భద్రాచలం బంజారా కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ కార్యక్రమాని కి వచ్చిన ఆర్డీవో మరియు ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు బంజారా సాంప్రదాయపర కారం ఘనంగా స్వాగతం పలికారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ జాతీ ఐక్యత కోసం అందరం పాటుపడాలని, పిలుపునిచ్చారు. లంబాడీలు దేవుడిగా భావించి సంత సేవాలాలును కొలుస్తారని, సేవాలాల్ జంతుబలికి తీవ్ర వ్యతిరేకి అని, తల్లి దండ్రులను మహిళలను గౌరవించాలని ప్రజలకు ఆయన బోధించారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవజన్మ సార్థకత చేకూర్చుకోవాలని సూచించేవారని, ఒక సంఘ సంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరి రక్షకుడు, జాతి ఉద్ధారకుడు, భారత దేశంలో 10 కోట్ల కు పై చిలుకు జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారని అన్నారు.చత్రపతి శివాజీ, గురునానక్ , గౌతమ బుద్ధుడి లాంటి మహనీయులు ప్రజల జీవన విధానం కొరకు ఏ విధంగా పాటుపడ్డారో, లంబాడి బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని, అటువంటి మహనీయుల కోవకు చెందిన వాడే సంత్ సేవలల్ మహా రాజ్ అని, మన భారత దేశంలోనే కాక కర్ణాటక నుండి ఉత్తరప్రదేశ్ వరకు రాజస్థాన్ నుండి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న బంజారా జాతి జీవన విధానం కొరకు ఆయన పాటుపడ్డారని, దేశంలోని గోరు బంజారాల కు స్ఫూర్తిని నింపిన మహానుభావుడు అని, సంచార జీవితం నుండి ప్రతి బంజారా తెగలను తండ జీవితం వైపు మళ్ళించారని, మద్యం మాంసాలను మాన్పించే ప్రయత్నం చేశాడని, బంజారా తెగల అభివృద్ధికి దేశమంతటా సంచారం చేసి హితబోధ చేశాడని ఆయన అన్నారుఅనంతరం గిరిజన సాంప్రదాయ నృత్యమైన బంజారా డాన్స్ ను, పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలను వారు తిలకించి



ఆనందించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్ డి ఓ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గన్య, దుమ్ముగూడెం తహసీల్దార్ మామిడి అశోక్, ఏ టీ డి ఓ అశోక్, సి.సి రామ్ నాయక్, కల్లూరి వెంకటేశ్వర్లు, భద్రాచలం బంజారా సంఘ నాయకులు బాదావత్ బ్యాన్సీ లాల్, వాంకుడో కృష్ణ నాయక్, గోవింద్, భూక్యా రంగా, భూక్యా బాల్య నాయక్, బాణోత హరీష్ చంద్ర నాయక్, బాణోత్ రాముడు, బోద వీరన్న, భూక్యా శ్వేత, భూక్యా రంజిత్, ఎల్ వెంకటేశ్వర్లు, భూక్యా వెంకటేశ్వర్లు, మలోత్ ఖీమా, భూక్యా సాయి కౌశిక్, దేవ, రవి,మోహన్ లాల్,తర చంద్, , నాగులు, బి.వీరన్న ,బిచ్చ, తేజవత్ బలు, సరియా, ప్రిన్సిపాల్ వీరు నాయక్, కోటేశ్, బానోత్ మధర్, బాదావత్ రాంబాబు, బానోత్ హర్జి, భూక్యా సింధు, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

భద్రాచలం ఫిబ్రవరి 15 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం కునవరం రోడ్ మారుతి నర్సింగ్ కాలేజీ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ఐ వాసవి అసోసియేషన్, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారి సహకారంతో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే ప్రజా సేవకులు డాక్టర్ తెల్లం వెంకట్రావు,నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి వారికి ఉచితంగా కళ్ళజోళు ళ్ళ పంపిణీ చేసినందుకుఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు అనుబంధ సంఘాలను వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాకల దుర్గాప్రసాద్,లయన్ డా ఎస్-ఎల్ కాంతారావు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆరెస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 15 ( నిజం చెపుతాం ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లోని కృష్ణ సాయి ఎంక్లేవ్ లోని బిఆరెస్ కార్యాలయంలో పార్టీ నూతన క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రోజా కలిదిండి, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాసరావు, రమేష్ కురుమ, శ్రీధర్ ముదిరాజ్, నర్సింగ్ రావు, మెడ్ ప్లస్ శ్రీను, ముజీవ్, బిఆరెస్వి రాజు, అమలవలస రాజు, సమీర్, సలాం, నజీర్, సోహెల్ అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు

# హఫీజ్ పేట్ లో ఘనంగా మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన వేడుకలు

### - మహమ్మద్ బషీరుద్దీన్ ఏఐపీసీ మెంబర్ తెలంగాణ ఆధ్వర్యంలో

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ ఫిబ్రవరి 15( నిజం చెపుతాం న్యూస్ )కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఈరోజు తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన సందర్భంగా ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ మహమ్మద్ బషీరుద్దీన్ ,గౌస్ ఉద్దీన్ మరియు వాళ్ల టీం సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు, బషీరుద్దీన్ మాట్లాడుతూ మైనార్టీకు 4% రిజర్వేషన్ రావడానికి ముఖ్య కారణం షబ్బీర్ అలీ అని పేర్కొన్నారు షబ్బీర్ అన్న ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మీరు మరెన్నో ఉన్నత పదవులను అందుకోవాలని మనసారా నేను మరియు మా సభ్యులందరం అల్లా తో ప్రార్థిస్తున్నామని అన్నారు, మదర్సా హబీబున్నీసా వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా జరగడానికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు నా శ్రేయోభిలాషులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని బషీర్ ఉద్దీన్ అన్నారు, మదర్సా ప్రధానోపాధ్యాయులు సయ్య సలావుద్దీన్



మాట్లాడుతూ దాదాపు కొన్ని సంవత్సరాల నుంచి బషీరుద్దీన్ వారి టీం సభ్యులు ఎల్లప్పుడూ మాకు సహాయ సహకారాలు అందించారు , మదర్సలో ఏ అవసరం వచ్చినా సహాయం చేయడానికి ఎల్లవేళలా ముందు ఉండే వ్యక్తుల్లో బషీరుద్దీన్ అని ప్రశంసించారు,మదర్సా విద్యార్థుల తరపున ఉపాధ్యాయుల తరపున షబ్బీర్ అలీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక ప్రార్థనలు చేశారు, అనంతరం మహమ్మద్ గౌస్ ఏఐపీసీ మెంబర్, మరియు షేక్ కాజా పాషా ఆర్ ఆర్ డిస్ట్రిక్ట్ జనరల్



సెక్రటరీ మైనార్టీ, మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి షబ్బీర్ అలీ ని క్యాబినెట్లో తీసుకొని మంత్రి పదవి ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ అజార్, మహమ్మద్ గౌస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహమ్మద్ ఫహీమ్ ఉద్దీన్, షేక్ చాంద్ పాషా, సయ్యద్ ఇంతియాజ్, మహమ్మద్ జలీల్,బి గోపాల్ నాయక్ 104 డివిజన్ వైస్ ప్రెసిడెంట్, సయ్యద్ సిరాజ్, అబ్దుల్ ఆహాద్, మహమ్మద్ హమీద్, సయ్యద్ శంషు, మరియు కార్యకర్తలు బస్తీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 15 ( నిజం చెపుతాం ) : – నడిగడ్డ తండాలో బంజారాల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని గిరిజన సమక్షమ సంఘం ఆధ్వర్యంలో మరియు నడిగడ్డ తండ బంజారా యూత్ అసోసియేషన్ వారి సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నేషనల్ షెడ్యూల్ ట్రైబ్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ మరియు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డాక్టర్. రాంసింగ్, మోహన్ సింగ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ నడిగడ్డ తండా గిరిజనులు పడుతున్న ఇబ్బందులు చూశానని, మీకు సాధ్యమైనంత త్వరలో మీ సమస్యలు పరిష్కారం చేయడానికి కృషి చేస్తాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ తండా అధ్యక్షులు అల్వార్ స్వామి నాయక్, తిరుపతి నాయక్, సీతారాం నాయక్, హనుమంతు నాయక్, దసరత్ నాయక్, గోపి నాయక్, మోహన్ నాయక్, లక్పతి నాయక్, దేవా నాయక్, రెడ్యా నాయక్, యూత్ అధ్యక్షుడు దినేష్ నాయక్, సచిన్, శివ,లక్ష్మణ్, సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి అభినందనీయం

### - బ్లాక్ వాయిస్ అధ్యక్షుడు శ్రీధర్ గోవింద్,ప్రధానోపాధ్యాయురాలు మంగ

మాడ్గుల ఫిబ్రవరి 15 (నిజం చెపుతాం):మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అదే గ్రామానికి చెందిన గోవిందు కృష్ణ తండ్రి వెంకటేశ్వర్ల జ్ఞాపకంగా 1లక్ష40వేల విలువ గల వేదికను సొంత ఖర్చులతో నిర్మాణం చేసి శనివారం ప్రారంభించారు.వారు స్కూలు విద్యార్థిని విద్యార్థుల కోసం చేసిన సహాయాన్ని పాఠశాల అధ్యాపక బృందం, విద్యా కమిటీ వారిని సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గోవింద్, ప్రధానోపాధ్యాయురాలు మంగా మాట్లాడుతు ఈ పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగిన కృష్ణ లాంటి వాళ్ళు ముందుకొచ్చి వారి తండ్రి జ్ఞాపకార్థంగా స్టేజి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా గోవిందు శ్రీధర్ మాట్లాడుతూ చదువు పట్ల, చదువుకునే విద్యార్థుల పట్ల, ప్రభుత్వ పాఠశాలల పట్ల,గ్రామంలో పంతుళ్లుగా పిలవడే గోవిందు కుటుంబాలు ఎప్పుడు విద్యను ప్రోత్సహించడంలో ముందు ఉంటామని,గతంలో కూడ గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు తమ వంతు సహాయ సహకారాలు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గోవిందు కృష్ణ చేసిన ఈ మహత్కార్యానికి పాఠశాల అధ్యాపక బృందం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,గణేష్, విద్యా వాలంటీర్లు తెలంగాణ బ్లాక్ వాయిస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవింద్ శ్రీధర్,విలేకరి చంద్రమౌళి, విద్యా కమిటీ అధ్యక్షుడు పలాది సైదులు,జంగయ్య,విద్యా




వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# పి.సి.సి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన యలమంచి ఉదయ్ కిరణ్ టీం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 15 ( నిజం చెపుతాం ) : – మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్, తెలంగాణ పిసిసి చీఫ్.బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను శాలువా తో సత్కరించి అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు క్యాలెండర్ ను వారి చే ఆవిష్కరణ గావించారు. కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తూ, ప్రజోపకరమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులను ఆయన ఈ సందర్భంగా వారి సామాజిక సేవా స్పృహ ను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పని చేస్తున్న యువత వారి విశిష్ట సేవలను తప్పక గుర్తింపు ఇస్తుందని మహేష్ కుమార్



గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శరత్,వినోద్,కృష్ణ,వంశీ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు విద్యార్థుల ఎంపిక



మాడ్గుల ఫిబ్రవరి 15 (నిజం చెపుతాం):మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచి స్కాలర్షిప్ కు ఎంపికైనట్టు పాఠశాల ఉపాధ్యాయుడు దేవయ్య తెలిపారు.ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన 8వ తరగతికి చెందిన అశ్విని,అపూర్వ, రక్షిత,శుభశ్రీ,భరత్ తేజ్ వీరికి 9వ తరగతి నుండి12వ తరగతి వరకు ప్రతి యేడాది 12 వేల రూపాయలు ప్రభుత్వం అందజేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వారి తల్లిదండ్రులకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతులకు నివాళ్ళు అర్పించిన తోటి సమగ్రశిక్ష ఉద్యోగులు




మాడ్గుల, ఫిబ్రవరి 15(నిజం చెపుతాం) : శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు రమేష్,శ్రీనివాస్ మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని కర్నపల్లి వద్ద ఆటో ఢీ కోనడంతో అక్కడిక్కడే రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాడ్గుల మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి మృతుకీ సంతాపంగా శనివారం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జీలతో నివాళులు అర్పించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా మాడ్గుల మండల అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు రంగారెడ్డి జిల్లా పక్షాన శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాలకు ప్రాగఢ సానుభూతి తెలియజేస్తు,సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు ఏటా తమ విధులల్లో భాగంగా ప్రాణాలు కోల్పోయిన ఏప్రభుత్వం కూడా కనీసం దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించలేని పరిస్థితిలో దుర్భరమైన జీవితాలను అనుభవిస్తున్నామని మన పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న,తెలంగాణ రాష్ట్రంలో ఏలాంటి ఆర్థిక భరోసా లేకపోవడం శోచనీయమన్నారు.ఇకనైనా ప్రభుత్వం వారి కుటుంబాలకు బాసటగా ఉండదెందుకు ఒక్కొక్క కుటుంబానికి 30లక్షల ఆర్థిక సహాయం చేయాలని,వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి అదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు మధు, యాదగిరి,తిరుపతి,స్వాతి పాల్గొన్నారు.

# సహకార సంఘాల పదవీకాలం 6 నెలలు పొడిగింపు హర్షనీయం

### - మంత్రి ఉత్తమ్, మంత్రి తుమ్మల, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు
### - కృతజ్ఞతలు తెలిపిన కోదాడ పిఎసిఎస్ చైర్మన్లు

కోదాడ రూరల్ న్యూస్, ఫిబ్రవరి 15 ( నిజం చెపుతాం )తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీవో 74 ను జారీ చేసింది. పిఎసిఎస్ సంఘాల పదవీకాలం శుక్రవారంతో ముగిసింది. దాంతో రాష్ట్ర ప్రభుత్వం పిఎసిఎస్ పాలకవర్గాన్ని ఆరు నెలలు పొడిగించినందుకు కోదాడ నియోజకవర్గం లో ఉన్న పి ఎస్ సి ఎస్ చైర్మన్లు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు చైర్మన్లు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆరు నెలలు పొడిగించడం అభినందనీయమని అన్నారు. నల్గొండ డిసిసిబి సహకారాలతో సహకార సంఘాలను అభివృద్ధి పదంలో నడిపిస్తామని కోదాడ నియోజకవర్గం పిఎసిఎస్ చైర్మన్లు తెలిపారు. సంఘం సభ్యుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కొండ సైదయ్య,కాపుగల్లు చైర్మన్ నంబూరి సూర్యం, ఎర్రవరం చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, అనంతగిరి చైర్మన్ దేగ బాబు, కోదాడ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, చిమిర్యాల చైర్మన్ కొత్త రఘుపతి, చిలుకూరు చైర్మన్ జనార్ధన్, నడిగూడెం చైర్మన్ కొల్లు రామారావు, బేతవోలు చైర్మన్ రవీందర్ రెడ్డి తదితరులు



పాల్గొన్నారు.

# శ్రీసంత్ సేవాలాల్ జయంతి వేడుకలలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 15 ( నిజం చెపుతాం ) : – తేది శనివారం రోజు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా మియాపూర్ లోని నడిగడ్డ తండా లో సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో హాజరై సేవాలాల్ జయంతి వేడుకలలో ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించినారు. మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నరేష్ యాదవ్ జన్మదిన సందర్భంగా ఆయనకి శాలువ కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో వీరమల్ల వీరేందర్ గౌడ్, కృష్ణా గౌడ్, మన్నేపల్లి సాంబశివరావు, దోర్నాల రవికుమార్ గౌడ్, కె.రాంబాబు, సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వంద శాతం రుణమాఫీ చేయాలి

### - బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్ బాబు

నేరేడుచర్ల ఫిబ్రవరి, 15 నిజం చెపూతం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందారని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్ బాబు అన్నారు. శనివారం స్థానిక బి.ఆర్.ఎస్. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ 100శాతం అయిందని సీఎం రేవంత్రెడ్డి ప్రకటించడంతో రుణమాఫీ కాని రైతులు బ్యాంకులు, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నారని అన్నారు. మంత్రుల మాట్లాడే మాటలకు పొంతన లేకుండా ఉందని విమర్శించారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల వారిగా రుణమాఫీ అయిన లీస్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏపీజివి బ్యాంక్ లో రుణం తీసుకున్న ఏ ఒక్క రైతుకు కూడా రుణమాఫీ కాలేదని, సుమారు 40వేల మంది ఈ ఒక్క బ్యాంకులోనే రుణమాఫీ కాని వారు ఉన్నారని తెలిపారు. రైతుభరోసా కూడా చాలా మంది రైతుల అకౌంట్లలో జమ కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పంధించి 100శాతం రుణమాఫీ, రైతుభరోసా పూర్తి చేయాలని కోరారు. ఇచ్చిన హామీలపైన స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పంధించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రైతులు పండగ వాతవారణంలో వ్యవసాయం చేశారని, నేడు ఆపరిస్థితి కనిపించడం లేదన్నారు. సంతుసేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీదర్,



బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, రాపోలు నవీన్ కుమార్, గుర్రం మార్కెండయ్య, ఎస్టీసెల్ నాయకులు లావూడ్యా శ్రీనునాయక్, హుస్సేన్, పిచ్చిరెడ్డి, సైదిరెడ్డి, రాజేష్, సుధర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



నేరేడుచర్ల ఫిబ్రవరి ,15 నిజం చెపుతాం న్యూస్: గిరిజనులు ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని శనివారం బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు లావుడ్యా శ్రీనునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద సంత్ సేవాలాల్ చిత్రపటానికి నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మలోతు శంకర్ నాయక్, అబినాయక్, శ్రీరామ్ నాయక్, బాలకృష్ణ, నాగార్జున్ ,వినయ్, కిరణ్, హరి తదితరులు ఉన్నారు.

# ఫుట్ ప్లాట్ పై ఉన్న ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలి

**- ఫుట్ ప్లాట్ పై వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.**
**- స్థానిక ఎస్ఐ రవిందర్ నాయక్ వ్యాపారస్తులకు తెలిపారు.**



నేరేడుచర్లఫిబ్రవరి ,15 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు వెంట ఉన్న వ్యాపారస్తులపై ట్రాఫిక్ ఇబ్బందికరంగా వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు. మిర్యాలగూడ– కోదాడ ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న ఫుట్ ప్లాట్ పైఆక్రమించిన దుకాణదారులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని నేరేడుచర్ల ఎస్ఐ రవిందర్ నాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి దుకాణాల యజమానుల వద్దకు వెళ్లి తొలగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపుల ఆక్రమించుకోవడం వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అందరూ స్వచ్ఛదంగా తొలగించుకోకపోతే మున్సిపల్ సిబ్బంది తొలగించాల్సిన వస్తుందన్నారు. రోడ్డు వెంట వ్యాపారం చేస్తే మీ సామాగ్రి మొత్తం ద్వంసం అవుతుందని, మీరే స్వచ్ఛందంగా తొలగించుకుంటే మంచిదని ఎస్ఐ రవీందర్ నాయక్ వ్యాపారస్తులను హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్, పోలీస్ సిబ్బంది వీధి వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 80శాతం రిజర్వేషన్ కేటాయించాలి

నేరేడుచర్ల ఫిబ్రవరి, 15 నిజం చెపుతాం న్యూస్: బీసీ, ఎస్సీ, ఎస్టీలకు మొత్తం 80శాతం రిజర్వేషన్లు కేటాయించాలని దర్శసమాజ్ పార్టీ జిల్లా నాయకుడు అవిరెండ్ల నాగేంద్రబాబు శనివారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేసి పార్టమెంటుకు పంపించడం అభినందనీయమని, కాని బీసీ జనాభా ప్రాతిపదికన 50శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు. అదేవిధంగా ఎస్సీలకు 20శాతం, ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# వృక్షార్చన కార్యక్రమాన్ని విజయవతం చేద్దాం




**- డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి**

నేరేడుచర్ల ఫిబ్రవరి,15 నిజం చెపుతాం న్యూస్: తెలంగాణ రాష్ట్ర తొలి మాజీముఖ్యమంత్రి కల్వకుంట్ల కేసీఆర్ జన్మదిన వేడుక సందర్భంగా చేపట్టే వృక్షార్చన కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన విజయవతం చేయాలని డిసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హరితసేన నియోజకవర్గ ఇంచార్జీ ఇంజమూరి రాజేష్ ఆధ్వర్యంలో వృక్షార్చన వాల్పిస్టర్ను స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీదర్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్ బాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, యల్లబోయిన లింగయ్య, గుర్రం మార్కండేయ్య, నాయకులు శ్రీను, హుస్సేన్, ఇనపాల పిచ్చిరెడ్డి, శ్రీనునాయక్, తదితరులు పాల్గొన్నారు

# పట్టణానికి వేంచేసిన సీతారామచంద్రస్వామి





హుజూర్ నగర్ ఫిబ్రవరి 15నిజంచెపుతా న్యూస్ గత ఐదు రోజులుగా ఫణి గిరి గట్టుపై కళ్యాణోత్సవాలు నిర్వహించుకున్న శ్రీ సీతారామచంద్రస్వామి హుజూర్నగర్ పట్టణానికి శనివారం సాయంత్రం వేం చేశారు. రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, గోదాదేవి, వివిధ వాహనాలపై వే%శీ%చేశారు. సీతా లక్ష్మణ సమేత రామచంద్ర స్వామి పల్లకిలో వేంచేశారు. ప్రాతః కాలంలో రామ, గోదా, రామానుజ అష్టోత్తరాలు చేసి తిరుప్పావై సేవాకాలాన్ని అనుసంధానం చేశారు. సాయంకాలం వివిధ వాహనాలపై స్వామివారిని అమ్మవారిని అధిష్టింపజేసి, మేళతాళాలతో పట్టణానికి తీసుకువచ్చారు. పల్లకిలో సీతారామచంద్రస్వామివారిని వేంచేసి భక్తులే బోయులుగా ఆలయానికి చేర్చారు. భాజా భజంత్రీలతో శోభాయాత్ర వైభవంగా సాగింది. భక్తుల జయ జయ ద్వానాలతో పట్టణ పురవీధులు మార్మోగాయి. ఇట్టి కార్యక్రమంలో ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, స్థానాచార్యులు, అర్చకులు మురళి కృష్ణమాచార్యులు, భాస్కరా చార్యులు, మోహన కృష్ణమాచార్యులు మహిళలు, భక్తులు దేవాలయ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు

# గోపాలపురంశ్రీ ఆంజనేయ స్వామికి అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 15 నిజం చెపుతా న్యూస్ హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శనివారం సందర్భంగా దేవాలయంలో భక్తుల కోలాహాల నడుమ శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన, స్వామివారికి అరటి పండ్లను పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేధ్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు కార్యక్రమంలో అలహరి నరసింహాచార్యులు మూడుంబై అన్వేష్ కుమారాచార్యులు ఈవో టీవి చలపతి గురునాథం కామిశెట్టి సీతారావమ్మ, సందీప్ రెడ్డి నాగరాజు భక్తులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో అరులైన వారందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలికేంద్ర బడ్జెట్ ను సవరించాలి



హుజూర్ నగర్ ఫిబ్రవరి 15 నిజం చెపుతాం న్యూస్ కిందర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా ఉందని, వెంటనే బడ్జెట్ ను సవరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యురాలు మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం హుజూర్నగర్ లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారాం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ కూలీలకు, రైతులకు,కార్మికులకు, మహిళలకు, విద్య,వైద్యం, ఉపాధి వంటి అనేక రంగాలకు నిరాశ జనకంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ కేవలం కార్పొరేటర్లకు అనుకూలమైన బడ్జెట్ అని విమర్శించారు. వెంటనే బడ్జెట్ సవరించి అన్ని రంగాలకు సరైన రీతిలో బడ్జెట్ కేటాయించకపోతే క్షేత్రస్థాయి నుండి ప్రజా తిరుగుబాటు తప్పదన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇండ్లు,స్థలం ఇవ్వాలని, ప్రభుత్వం ఈ విషయంలో రాజకీయ జోక్యం చేసుకోరాదని ప్రతి పేదవాడికి ఇల్లు అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వేలాదిమందికి ఇండ్లు లేక చిన్న,చిన్న గదులలో రెండు, మూడు కుటుంబాలవారు కాపురాలు సాగిస్తున్నారని అన్నారు. హుజూర్నగర్ పట్నంలో నాలుగు వేలకు పైగా ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలు ఉన్నాయని వారందరికీ రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇండ్లలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లుగా మార్చి ఇవ్వాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో పేర్కొన్న విధంగా అన్ని పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు,జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం,వట్టేపు సైదులు,ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తంగెళ్ల వెంకటచంద్ర,మద్దెల జ్యోతి,ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇందిరాల త్రివేణి,పిండిగ, పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, రేపాకుల మురళి, పాశం వెంకటనారాయణ, నర్సింగ్ లింగమ్మ,చిన్నం వీరమల్లు,దుగ్గి నాగమణి, పంగా వెంకటి, దుగ్గి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ మానవాళి ప్రగతికి ఎంతో దోహదపడుతుంది




హుజూర్ నగర్ ఫిబ్రవరి 15 నిజం చెపుతాం న్యూస్ ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికోన్నత పాఠశాల హుజూర్నగర్ లయందు జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా పక్షాన డార్విన్ జీవ పరిణామ సిద్ధాంత ఆవశ్యకతను జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు పీవీ దుర్గాప్రసాద్ ఆయా పాఠశాలల విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పివి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జీవ%శీ% ఏ విధంగా ఆవిర్భవించింది, అది ఏ విధంగా పరిణామం చెందింది అని వివరించారు. ఆనాటికి ఈ నాటికి మానవాళి ఎదుగుదలకు సైన్సు ఏ విధంగా ఉపయోగపడిందో ఆ సైన్స్ ను ఉపయోగించుకొని మానవుడు నిత్యజీవితంలో ఎన్నో సాహసోపేతమైన కృత్యాలను చేపడుతున్నాడని వాటన్నిటికీ సైన్స్ ఆవశ్యకమని విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు మూఢనమ్మకాలను నమ్మవద్దని నిరూపితమైన సైన్స్ సత్యాలని నమ్మాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు. ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్. జయప్రద. డి వెంకటేశ్వర్లు. శైలజ జనార్దన్ రెడ్డి ప్రసాద్ కల్వగిరి శ్రీనివాస్ జగదీశ్వర్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 15( నిజం చెబుతాం)బోడుప్పల్ నగరపాలక సంస్థ 21 డివిజన్ పరిధిలోని బాలాజీహిల్స్ కాలనీలో బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా భోగ్ భండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బంజారా ప్రముఖులు,భూక్య సుమన్, బంజారా సేవా సంఘం కమిటీ సభ్యులు బంజారాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్




తుంగతుర్తి ఫిబ్రవరి 15 నిజం చెపుతాం బంజారాల ఆరాధ్య దైవంశ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్286వ జయంతి, భోగ్ బండారకార్యక్రమాన్ని ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర ఎస్టిసెల్ అధ్యక్షులు జయపాల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు ఆయన అడుగుజాడల్లో గిరిజనులు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ తుంగతుర్తి మండల ఎస్టిసెల్ అధ్యక్షులు నాగు నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీర నాయక్,బానోత్ వెంకన్న నాయక్,అంగోతు వెంకన్న, బి ఆర్ యస్ మండల నాయకులు లకావత్ రవి నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేజ నాయక్, రెడ్యానాయక్,పూల నాయక్,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీను నాయక్,సురేష్,సాయి, నాగు నాయక్,లాలు, సైదా,ప్రతాప్ అంగన్వాడీ టీచర్లు రజిత, సుజాత, మహిళ నాయకురాలు పార్వతి జ్యోతి, రోజ,వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# చిన్న గట్టు లింగమంతుల జాతర సందర్భంగా.రాష్ట్ర స్థాయి ఎడ్ల పందెలు ప్రారంభం

**- ప్రారంభించిన మాజీ డిసిసిబి చైర్మన్ ముత్త వరపు పాండురంగారావు**



కోదాడ రూరల్ న్యూస్ నల్లబండ గూడెం , ఫిబ్రవరి 15 ( నిజం చూపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ%శీ% కోదాడ మండల పరిధిలో గల చిన్నగట్టు లింగమంతుల జాతర సందర్భంగా కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పందెలను డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాంరెడ్డి, అమర్ నాయిని వెంకటేశ్వరరావు, గంగవరపు లక్ష్మణరావు, రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి లు పాల్గొన్నారు. ముఖ్య అతిధులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని తిలకి%శీ%చడానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యరమాల బెంజిమాన్,ముంద్ర శివరామకృష్ణ, మాజీ ఎంపీటీసీ క్రాంతి కుమార్, అల్సగాని శరభయ్య, ముంద్రా రంగారావు, నల్లపాటి నరసింహారావు, కోళ్ళూరి రామారావు, ఎస్సై అనిల్ రెడ్డి, మాగంటి ముత్తయ్య, యారమాల శ్రీను గోసు గోపినాథ్, రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి వైన్స్ లో బీర్లకు ...రెక్కలు.




**- సీసపై పెరుగుతున్న ఎమ్మార్పీ రేట్లు లేకున్నా... ఎక్కువ ధరలకు అమ్మకాలు.**
**- పట్టించుకోని... ఎక్సైజ్ అధికారులు అంటున్న మందు ప్రియులు.**

తుంగతుర్తి ఫిబ్రవరి 15 నిజం చెపుతాంబీర్లపై రేట్లు పెరుగుతున్నాయని వాట్సాప్ లోనే చెక్కర్లు కొడుతుండగా ఏకంగా మండల కేంద్రంలోని పలు వైన్స్ లో ఇష్ట రాజ్యాంగ సీసా పై ఎమ్మార్పీ రేట్లు ఎక్కువ లేకున్నా పెరిగిందని చెబుతూ అదనంగా ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని మందు ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడిగిన వారికి పాత రేట్లు... అడగని వారికి కొత్త కొత్త రేట్లు అని చెబుతూ దండుకుంటున్నారు. ఒక్కొక్క బీరుకు 30 నుంచి 40 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారు. ఈ దందా జరుగుతున్న మాకేంటి సంబంధం.. అని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో వైన్స్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్నారు. దీనికి తోడు గ్రామాల్లోని బెల్ట్ షాపులు ఏకంగా 50 రూపాయలు ఒక్కొక్క బీరుపై అదనంగా తీసుకుంటున్నారని విమర్శలు చేస్తున్నారు. జరుగుతున్న సంఘటనపై జిల్లా ఎక్సైజ్ కారులు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వైన్స్ షాపులపై పర్యవేక్షణ చేసి కేసులు నమోదు చేయవలసిన అవసరం ఉందని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సంఘటనపై వివరణ కోరితే ఎక్సైజ్ అధికారులు సెల్ఫోన్ లేపకపోవడం గమనార్హం

## ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి 6కోట్ల26లక్షల నిధులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 15 (నిజం చెబుతాం)ఉప్పల్ డివిజన్‌కు మరొకసారి భారీగా నిధులు మంజూరయ్యాయి. ఒకటి, రెండు కాదు ఏకంగా అభివృద్ధి పనులకు రూ.6కోట్ల 26లక్షలు నిధులొచ్చాయి. డివిజన్‌లోని సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ఈ నిధులు మంజూరయ్యాయి. కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి డివిజన్‌లో అభివృద్ధి పనులకు కావాల్సిన నిధుల గురించి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతోనే భారీగా మంజూరయ్యాయి.సీఎం రేవంత్ రెడ్డి సహకారం తోనే మరొకసారి ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులు మంజూరయ్యాయి. కార్పొరేటర్‌గా నేను, డివిజన్ ప్రజల తరుపున సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు

## అంబరాన్ని అంటిన సంత్ సేవాలాల్ 286 వ జయంతి సంబరాలు కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 15 (నిజం చెబుతాం)చిల్కానగర్ చౌరస్తాలో తుల్జా భవాని లంబాడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొర్య కృష్ణా నాయక్ వారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ 286 వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారా బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ బంజారాల అభ్యున్నతి కోసం మహనీయుడు సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారన్నారు సేవాలాల్ మహారాజ్ గొప్పతనాన్ని చాటేందుకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించి గౌరవించుకున్నామన్నారు . హైదరాబాద్ నగర నడిబొడ్డున సంత్ సేవాలాల్ మహారాజ్ పేరుతో లంబాడా బిడ్డల ఆత్మగౌరవం ఉట్టిపడేలా బంజారా భవన్ నిర్మించుకున్నాం.సేవాలాల్ మహారాజ్ స్వప్నమైన తండా రాజ్యాన్ని సాకారం చేస్తూ రాష్ట్రంలోని తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి. మా తండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను కెసిఆర్ నెరవేర్చారన్నారు . గ్రామ పరిపాలనలో వారిని భాగస్వాములను చేశారు గిరిజన బిడ్డల ఆత్మగౌరవం పరిఢవిల్లేలా వారి ప్రతిభను చాటేందుకు ఎస్టీ ఓవర్సీస్ స్కాలర్ షిప్, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు సీఎంఎస్టీఈఐ వంటి కార్యక్రమాలను కెసిఆర్ చేపట్టారని అన్నారు అదేవిధంగా ఈ పర్వదినాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని తుల్జా భవాని లంబాడి వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ ని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ప్రభుత్వానికి సెలవుదినంగా ప్రకటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పత్లావత్ చంద్రబోస్ ,సుమన్ నాయక్, బోనత్ సంతు , కొర్య రమేష్, సునీల్ నాయక్ ,వాసు నాయక్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుందర్, హనీఫ్, అశోక్ ముదిరాజ్, శ్యామ్, మొదలగు వారు పాల్గొన్నారు



## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 15( నిజం చెబుతాం)బోడుప్పల్ నగరపాలక సంస్థ 21 డివిజన్ పరిధిలోని బాలాజీహిల్స్ కాలనీలో బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా భోగ్ భండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బంజారా ప్రముఖులు,భూక్య సుమన్, బంజారా సేవా సంఘం కమిటీ సభ్యులు బంజారాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో లోపం ఫైన్ వేసిన ఉప్పల్ జిహెచ్ఎంసి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 15 (నిజం చెబుతాం)డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షణలో రామంతపూర్‌లోని శ్రీ కనకదుర్గ వైన్ షాప్ సమీపంలోని దుకాణాలపై కఠినమైన చర్యలు తీసుకున్నారు, ఎందుకంటే చుట్టుపక్కల ప్రాంతంలో పరిశుభ్రత పరిస్థితులను నిర్వహించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారు వారి ప్రాంగణం ముందు చెత్తను ఎత్తివేయకపోవడం వల్ల చెత్త పేరుకుపోయి అపరిశుభ్రమైన వాతావరణం ఏర్పడింది. ఉప్పల్ సర్కిల్, జిహెచ్ఎంసి వైన్ షాప్ సమీపంలోని దుకాణాలను తక్షణమే స్వాధీనం చేసుకుని, రూ. 10000/- జరిమానా విధించింది. అప్పటి నుండి బార్ జరిమానా చెల్లించింది సీజ్ ఎత్తివేయబడింది.ఉప్పల్ సర్కిల్ ప్రాంతంలోని అన్ని సంస్థలు తమ ప్రాంగణంలో చుట్టుపక్కల సరైన పరిశుభ్రత పారిశుధ్యాన్ని నిర్వహించాలని జిహెచ్ఎంసి హెచ్చరించింది, లేకపోతే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు



## బండారి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ రఘునందన్ రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 15 (నిజం చెబుతాం)ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల కాలం చేయడంతో శనివారం సైనిక్ పురి లోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డి ని, నీలం రెడ్డి ని కుటుంబ సభ్యులను పరామర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఈ సందర్భంగా వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు..

## భారత్ వికాస్ పరిషత్ విద్యా వికాస్ ఉపకార వేతనాల చెక్కులు అందజేత



చౌటుప్పల్,ఫిబ్రవరి 15(నిజం చెపుతాం) : పేద విద్యార్థుల చదువుల కోసం విద్యా వికాస్ ఉపకార వేతనాలను అందజేస్తున్నట్లు భారత్ వికాస్ పరిషత్ దక్షిణ భారత సంయుక్త కార్యదర్శి పసుపులేటి నరేంద్ర కృష్ణ అన్నారు. శనివారం భారత్ వికాస్ పరిషత్ కొమరంభీమ్ శాఖ చౌటుప్పల్ ఆధ్వర్యంలో నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉపకార వేతనాలకు మంజూరైన విద్యార్థులకు సి.చందన,జీ.సోనీ, ఎం.అక్షయ, ఎస్.మహాలక్ష్మి లకు నారాయణపురం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్,బీవీపీ దక్షిణ,సంయుక్త కార్యదర్శి పసుపులేటి నరేంద్ర కృష్ణ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ... సమాజంలో ఉన్న నిరుపేద విద్యార్థులకు తోడుగా నిలబడుతున్న బీవీపీ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరంభీమ్ శాఖ అధ్యక్షులు చీకురి వెంకటేశం గౌడ్,సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు,సేవా కన్వీనర్ బోయిన వెంకటేష్,సభ్యులు అంతటి నరేష్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 15(నిజం చెబుతాం) ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. ప్రధానంగా రోడ్డు , ఓపెన్ జిమ్ , కమ్యూనిటీ హాల్ మొదలగు సంబంధించి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. అలాగే పలు కాలనీలలో భూగర్భ డ్రైనేజీలు నిర్మించడం వల్ల పాడైన రోడ్ల స్థానంలో కొత్త సిమెంట్ రోడ్లు నిర్మించాలని కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఫిబ్రవరి 15 (నిజం చెబుతాం)మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా..గ్రీనిండియా ఛాలెంజ్ మన సంతోష్ అన్న ఆదేశాలమేరకు (వృర్క్షర్చన) అని మూడు మోకాలు నాటూతం అని పిలుపు ఇవడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్రావు ఆధ్వర్యంలో పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, అనిల్ రవి,గౌతంప్రసాద్,పవన్,ప్రవీణ్ ,ప్రశాంత్ , తదితరులు పాల్గొన్నారు

## సేవాలాల్ జయంతిలో పాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకులు ఆకారం అరుణ్ కుమార్ పటేల్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 15 ( నిజం చెబుతాం )హబ్సిగూడ డివిజన్ లో ని ఆలయ కమిటీ వెలుగుట్ట బంజారా దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వారు నిర్వహించిన మహా భోగ్ బండార్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ పటేల్ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబెర్స్ దర్మేందర్ నాయక్,రమేష్ నాయక్,రాజు నాయక్, వాసు నాయక్, రాము నాయక్, మల్లు నాయక్ మరియు కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ లీడర్లు సుధాకర్ రెడ్డి, మురళి ,రాజు రఘు, సబ్బీర్, సుమన్ నాయకులు పాలుగోన్నారు.

## ఉప్పల్ మిని శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు






మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15 ( సూర్య దిశ ) ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సంకృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నృత్య సంపదా నాట్యం సంస్థ గురువులు తొగర్చేడు వరుణ్ శర్మా సురేఖ సాయి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. మూషిక వాహన, ఝుమ్ ఝుమ్ తనను, మరకత మణిమయ, మహేశ్వరి, భామాకలాపం, దేవ దేవం , బ్రహ్మాంజలి, ఐయిగిరి నందిని, ముద్దుగారే, గణనాయక, అదివో అల్లదిగో, రామాయణ శబ్దం, నమశ్శివాయతేయ్, లలిత హారతి, గరుడ గమన అంశాలను కళాకారులూ ప్రజ్వల, అక్షర, శంకర, ప్రీతీ, నవనీత, అమృత శ్రీ రమ్య, శ్రీనిధి, అధ్యశ్రీ, నివాసిని, మణిదీపిక, హంసిని, మోక్ష, సాయి ఇషిక , సహస్ర మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. రచయిత పి ఎన్ మూర్తి ప్రముఖ నాట్యగురువులు రమణిసిద్ధి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.